నేటి దినపత్రిక
17వ వసంతంలోకి..
సూర్య
అమరావతి
శనివారం 16 డిసెంబర్ 2023
పేజీలు 8

## ఆనందాల సెమీ క్రిస్మస్

ఆహుతులను అలరించిన చిన్నారుల నృత్య ప్రదర్శలు 2





### తేనె పూసిన

# 'కల్తీ'

- కల్తీని కట్టడి చేసే చట్టం రావాలి
- ఉపాధి కోల్పోతున్న పెంపకం దారులు
- మార్కెట్‌లో విక్రయిస్తున్న తేనెలన్నీ చక్కెర పాకమే
- చైనా నుంచి ఫ్రక్టోజ్ దిగుమతి
- 13 ప్రముఖ బ్రాండ్లలో 10 నకిలీవేనని తేల్చిన జర్మనీ ల్యాబ్
- సీఎస్ఈ పరీక్షల్లో నిర్ధారణ

వివరాలు 2లో...





చంద్రబాబు సమక్షంలో..

## టీడీపీలో చేరిన వైసీపీ ఎమ్మెల్యేలు

వివరాలు 2లో



### పేదల ముంగిటకే..

# కార్పొరేట్ వైద్యం

**విజయవాడ బ్యూరో, మేజర్ న్యూస్ :** వైఎస్సార్ గ్రామీణ పట్టణ ఆరోగ్య కేంద్రాల ద్వారా అత్యాధునిక మౌలిక వసతులను కల్పించి ఆధునిక విద్య సహాయాన్ని అందిస్తున్నామని, డా. వైఎస్సార్ ఆరోగ్యశ్రీ సహాయాన్ని 25 లక్షలకు పెంచి దివంగత నేత డా. వై. ఎస్. రాజశేఖర్ రెడ్డి ఆశయాలను మరింతగా అమలు చేసి పేదలకు మెరుగైన శస్త్ర చికిత్సలు ఉచితంగా అందిస్తున్నామని, ఫ్యామిలీ డాక్టర్ కాన్సెప్ట్ ద్వారా ప్రజల ఆరోగ్య పరిస్థితులను ప్రత్యేక దృష్టి పెట్టినట్లు రాష్ట్ర హోం, విపత్తుల నిర్వహణ శాఖ మంత్రి, జిల్లా ఇంచార్జ్ మంత్రి తానేటి వనిత అన్నారు. నగరంలోని 60వ డివిజన్ వాంబే కాలనీలో 1.07 కోట్లతో నిర్మించిన అర్బన్ ప్రైమరీ హెల్త్ సెంటర్‌ను శుక్రవారం రాష్ట్ర హోం, విపత్తుల నిర్వహణ శాఖ మంత్రి, జిల్లా ఇంచార్జ్ మంత్రి తానేటి వనిత, స్థానిక శాసన సభ్యులు మల్లాది విష్ణు వర్ధన్‌తో కలిసి ప్రారంభించారు.

అనంతరం మంత్రి తానేటి వనిత మాట్లాడుతూ దేశ చరిత్రలో ఏ రాష్ట్రము అమలు చేయని విధంగా రాష్ట్ర ముఖ్యమంత్రి వై.ఎస్.జగన్ మోహన్ రెడ్డి మన రాష్ట్రంలో వైద్య రంగంపై ప్రత్యేక దృష్టి పెట్టి వేల కోట్ల రూపాయలు మంజూరు చేసి ప్రభుత్వ ఆసుపత్రులను కార్పొరేట్ ఆసుప్రతులకు దీటుగా తీర్చిదిద్దారన్నారు. ముఖ్యంగా గ్రామీణ ప్రాంతాలలో ఆరోగ్య కేంద్రాలను మిగతా 2లో

> ఆరోగ్యశ్రీ సహాయాన్ని 25 లక్షలకు పెంచాం
> ఫ్యామిలీ డాక్టర్ కాన్సెప్ట్ ద్వారా ప్రజల ఆరోగ్య స్థితిగతులపై దృష్టి పెట్టాం..
> రాష్ట్ర హోం శాఖ మంత్రి, జిల్లా ఇంచార్జ్ మంత్రి తానేటి వనిత

గ్రామీణ నీటి సరఫరా మరియు పారిశుధ్య శాఖ
ఉపకార్యనిర్వాహక ఇంజనీరు వారి కార్యాలయము, నందిగామ
నేటి దినపత్రిక సూర్యకు 17వ వార్షికోత్సవ
డివిజన్ ప్రజలకు 2024 నూతన సంవత్సర శుభాకాంక్షలు
శుభాకాంక్షలతో..
ఎ.నరసింహారావు
ఉపకార్యనిర్వాహక ఇంజనీరు
సహాయ కమిషనర్ జి.రవితేజ, శ్రీలక్ష్మి

దీక్ష కాలేజ్ A/C
వరుణ్ బజాజ్ ఎదురుగా, రైతు పేట, నందిగామ.
నేటి దినపత్రిక సూర్యకు 17వ వార్షికోత్సవ మరియు నందిగామ ప్రాంత ప్రజలకు 2024 నూతన సంవత్సర శుభాకాంక్షలు.
దీక్ష కాలేజి యాజమాన్యం



ఉప విద్యాశాఖ కార్యాలయము నందిగామ.
నేటి దినపత్రిక సూర్యకు 17వ వార్షికోత్సవ మరియు నందిగామ ప్రాంత ప్రజలకు 2024 నూతన సంవత్సర శుభాకాంక్షలు.
ఎం.వెంకటప్పయ్య
ఉపవిద్యాశాఖాధికారి, నందిగామ.



(మొదటిపేజీ తరువాయి)

## చంద్రబాబు సమక్షంలో టీడీపీలో చేరిన వైసీపీ ఎమ్మెల్యేలు





గుంటూరు జిల్లా నేటి దినపత్రిక సూర్య బ్యూరో : వైసీపీ ఎమ్మెల్యేలు ఉండవల్లి శ్రీదేవి (తాడికొండ), మేకపాటి చంద్రశేఖర్ రెడ్డి (ఉదయగిరి) టీడీపీలో చేరారు. శుక్రవారం మంగళగిరిలోని టీడీపీ కేంద్ర కార్యాలయం ఎన్టీఆర్ భవన్‌లో శుక్రవారం పార్టీ అధినేత చంద్రబాబు ( సమక్షంలో టీడీపీ తీర్థం పుచ్చుకున్నారు. మాజీ ఎమ్మెల్సీ, చేనేత సంఘం నాయకుడు బూదాటి రాధాకృష్ణయ్య కూడా చంద్రబాబు సమక్షంలో టీడీపీలో చేరారు. ఈ సందర్భంగా రామచంద్రాపురం, తంబళ్లపల్లి, ఉదయగిరి, తాడికొండ, మంత్రాలయం, కోవూరు నియోజకవర్గాల నుంచి నేతలు, కార్యకర్తలు పెద్ద ఎత్తున తరలిరావడంతో ఎన్టీఆర్ భవన్‌లో సందడి నెలకొంది. కార్యక్ర మంలో టీడీపీ రాష్ట్ర అధ్యక్షుడు అచ్చెన్నాయుడు, పార్టీ నేతలు నారాయణ, సోమిరెడ్డి చంద్రమోహన్‌రెడ్డి, తెనాలి శ్రావణ్‌కుమార్, బూరగడ్డవేదవ్యాస్ పాల్గొన్నారు.

**పీడీఎఫ్ ఎం.ఎల్.సి షేక్ సాబ్జి ఆకస్మిక మృతి**

## ఉపాధ్యాయ లోకానికి తీరని లోటు

**రెడ్డిగూడెం, మేజర్ న్యూస్ :** మాజీ యూ.టీ.ఎఫ్ రాష్ట్ర అధ్యక్షులు, ప్రస్తుత పి.డి.ఎఫ్ ఎం ఎల్ సి అయిన షేక్ షాబ్జీ రోడ్డు ప్రమాదంలో మృతి చెందడం ఉద్యోగ ఉపాధ్యాయులను తీవ్ర దిగ్భ్రాంతి కి గురి చేసింది. స్థానిక అమర్ భవన్‌లో ఏపీ యూటీఎఫ్ రెడ్డిగూడెం మండల శాఖ పక్షాన ఆయన కు అశ్రు నివాళులు అర్పించడం జరిగింది. ఈ సంతాప సభలో యూటీఎఫ్ జిల్లా కార్యదర్శి పి. భవాని మాట్లాడుతూ కామ్రేడ్ షేక్ సాబ్జి అకాల మృతి ఉపాధ్యాయ లోకానికి తీరని లోటు అని అన్నారు. ఈ సంతాప సభలో పలువురు ఉపాధ్యాయులు ఆయన మృతికి తీవ్ర సంతాపం తెలియ జేశారు. ఈ కార్యక్రమంలో యూటీఎఫ్ మండల అధ్యక్షులు టి. బాల భాస్కరరావు ప్రధాన కార్యదర్శి పి.సుబ్రమణ్యం ఇతర ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## న్యూ ఆల్ఫా బిర్యానీ రెస్టారెంట్ ప్రారంభోత్సవం





**నందిగామ, డిసెం బర్ 15, మేజర్ న్యూస్:** పట్టణంలోని రైతుపేట వెంకటేశ్వర ఫంక్షన్ హాల్ పక్కన నూతనంగా ఏర్పాటు చేసిన న్యూ ఆల్ఫా బిర్యానీ రెస్టారెంట్‌ను శాసనసభ్యులు డాక్టర్ మొండితోక జగన్ మోహన్ రావు, శాసనమండలి సభ్యులు డాక్టర్ మొండితోక అరుణ్ కుమార్ శుక్రవారం ప్రారంభించి నిర్వాహకులకు శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం ఎమ్మెల్యేని న్యూ ఆల్ఫా బిర్యానీ రెస్టారెంట్ నిర్వాహకులు మున్నాభాయ్, జిలాని పాషాలు శాలువాతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో స్థానిక ప్రజా ప్రతినిధులు, వివిధ రాజకీయ పార్టీల నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# ఆనందాల సెమీ క్రిస్మస్

**ఆహుతులను అలరించిన చిన్నారుల నృత్య ప్రదర్శలు**








**కృష్ణలంక, మేజర్ న్యూస్ :** బాల యేసు జననం లోకానికే వెలుగులను నింపిందని సంఘకాపరి కొడాలి స్తోత్రరాణి అన్నారు. శుక్రవారం స్థానిక భూపేష్ గుప్తానగర్‌లోని పెనియేలు ప్రార్థనా మందిరం ఆవరణలో సెమీ క్రిస్మస్ వేడుకలను సంఘపెద్దలు, చిన్నారులు ఆనందోత్సహాల మధ్య జరుపుకున్నారు. ఈ సందర్భంగా సంఘకాపరి కొడాలి స్తోత్రరాణి యేసు జన్మదినాన్ని పురస్కరించుకుని ప్రతీ ఏడు ఈ సెమీ క్రిస్మస్ వేడుకలను నిర్వహించుకుంటున్నామన్నారు. తమ సేవ భూపేష్ గుప్తానగర్‌లో 1998 నుంచి దేవుని యందు తమ సేవ కొనసాగుతుందన్నారు. యేసుక్రీస్తు బోధనలు అనునిత్యం అనుసరించదగిన మార్గదర్శకాలని ఆమె అన్నారు. పవిత్ర గ్రంథంలోని ప్రతి వాక్యం కూడా దేవుని మాటలని ప్రతి విశ్వాసి ఆచరించి ఇరుగుపొరుగు వారికి సహాయ పడాలని కోరారు. క్రీస్తు జననం నాటిక, చిన్నారులు చేసిన నృత్య ప్రదర్శనలు అందరిని విశేషంగా ఆకర్షించాయన్నారు. చిన్ననాటి నుంచే దేవుని యందు చిన్నారులకు భక్తి శ్రద్ధలు ఉండడం మంచి విషయమన్నారు. ఈ వేడుకలలో సంఘ పెద్దలు కొడాలి ప్రసాదరావు, కొడాలి సమూయేలు, ఇందుమాధురి, స్వప్న, దూడల శ్రీను, సుభాషిణి, యోహాను, ఆనందరావు, రాజేష్, రాబర్ట్ తదితర సంఘస్తులు పాల్గొన్నారు.

# పేదల ముంగిటకే కార్పొరేట్ వైద్యం

(మొదటిపేజీ తరువాయి)



అత్యాధునిక మౌలిక వసతులతో ఆధునీకరించి వైద్య సహాయాన్ని పేదల ముం గిటకే తీసుకురావడం జరిగిందన్నారు. ఫ్యామిలీ డాక్టర్ కాన్సెప్ట్ ను ప్రవేశపెట్టి ప్రతి ఇంట్లో కుటుంబ సభ్యులకు ఆరోగ్య పరిక్షలు నిర్వహించి అనారోగ్యం దీర్ఘకాలిగా వ్యాధులతో భాదపడుతున్న వారిని గుర్తించి వారికీ అవసరమైన వైద్య సేవలు అందించడంతో పాటు ఉచితంగా మందులను పంపిణి చేస్తున్న ట్లు తెలిపారు. మరింత మెరుగైన వైద్య సహాయం అవసరమున్న పేదలకు ఆరోగ్య శ్రీ పథకం ద్వారా ఉచితంగా వైద్య సేవలు, శస్త్ర చికిత్సలు అందిస్తు న్నామన్నారు. దివంగత నేత డా. వై. ఎస్. రాజశేఖర్ రెడ్డి ఆశయాలను మరింతగా అమలు చేయాలనే సంకల్పంతో డా. వై. ఎస్.ఆర్ ఆరోగ్య శ్రీ పథకం కింద ప్రస్తుతం ఉన్న 5 లక్షల రూపాయల ఆర్థిక సహాయాన్ని 25 లక్షలకు పెంచుతూ నేడు మంత్రి వర్గ సమావేశంలో నిర్ణయం తీసుకోవడం జరిగిందన్నారు. ఇది పేదలకు మేలు చేయలన్న ముఖ్యమంత్రి ఆలోచనలకు నిదర్శనమన్నారు. వైద్య ఆరోగ్య రంగంతో పాటు విద్య వ్యవసాయ మహిళా భివృద్ధి వంటి రంగాలలో విప్లవాత్మకమైన మార్పులు తీసుకువచ్చి పేదల సంక్షేమంపై దృష్టి సారించడం జరిగిందన్నారు. ఆర్థిక పరిస్థితులు ఇబ్బంది కరంగా ఉన్నప్పటికీ ప్రజలకు ఇచ్చిన హామీలను 99 శాతం అమలు చేసి రాష్ట్రాన్ని ఆదర్శవంతమైన రాష్ట్రంగా నిలిపిన ఘనత రాష్ట్ర ముఖ్య మంత్రికే దక్కిందన్నారు. ప్రజా సంక్షేమం వైపు అడుగులు వేస్తున్న ప్రభుత్వానికి అండగా నిలిచి రాష్ట్రాభివృద్ధిలో ప్రజలు భాగస్వాములు కావాలని మంత్రి తానేటి వనిత కోరారు. స్థానిక శాసన సభ్యులు, ప్లానింగ్ బోర్డు ఉపాధ్యక్షులు మల్లాది విష్ణు మాట్లాడుతూ ఆధునిక విద్య, వైద్యా ఆరోగ్యా న్ని ప్రజలకు అందించినప్పవుడే భవిష్యత్తులో ఆర్థిక పురోగతిని సాధించగలమనే ఆశయంతో రాష్ట్ర ముఖ్యమంత్రి ప్రభుత్వ ఆసుపత్రులు ఆరోగ్యకేంద్రాలను ఆధునీకరించి మౌలిక వసతులు కల్పించి ప్రజలకు ప్రభుత్వ ఆసుపత్రులపై నమ్మకం కల్పించారన్నారు. కేవలం ఆసుపత్రులను అభివృద్ధి చేయడమే కాకుండా ఉచిత వైద్య సేవలు మందులు అందుబాటులోకి తీసుకువచ్చి ఖాళిగా ఉన్న పోస్టులను భర్తీ చేసి 24 గంటలు వైద్య సహాయం అందించడం జరిగిందన్నారు. విజయవాడ పట్టణ పరిధిలో 41 పట్టణ ఆరోగ్య కేంద్రాల ద్వారా సుమారు 12 లక్షల మంది ప్రజలకు వైద్య సేవలు అందిచడం జరుగుతుందన్నారు. డా. వై. ఎస్. ఆర్. ఆరోగ్య శ్రీ పథకం ద్వారా జిల్లాలో 49 ప్రైవేట్ ఆసుపత్రులతో పాటు గ్రామీణ, పట్టణ హెల్త్ సెంటర్లు, కమ్యూనిటీ హెల్త్ సెంటర్లు,ఏరియా ఆసుపత్రులు, ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలు, జనరల్ ఆసుపత్రుల ద్వారా 3,257 రకాల వైద్య సేవలు అందిస్తున్నట్లు తెలిపారు. ఆసుపత్రిలో చేరిన నాటినుండి తిరిగి డిశ్చార్జ్ అయేంత వరకు రోగికి అయ్యే ఖర్చులను ప్రభుత్వమే భరిస్తుందన్నారు. వైద్య సేవలు పొందటంలో ఎదురయ్యే సమస్యలను పరిష్కరించేందుకు 104 కాల్ సెంటర్ ను ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. ప్రభుత్వం వైద్య రంగంలో తీసుకువచ్చిన అవకాశాలను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని మల్లాది విష్ణు కోరారు. కార్యక్రమంలో నగర మేయర్ రాయన భాగ్యలక్ష్మి, డిప్యూటీ మేయర్ అవుతూ శైలజ రెడ్డి, డీఎంహెచ్వో డా. యం. సుహాసిని, స్థానిక కార్పొరేటర్లు, వైద్యఆరోగ్య సిబ్బంది పాల్గొన్నారు.

# తేనె పూసిన 'కల్తీ'

(మొదటిపేజీ తరువాయి)

**స్వచ్ఛమైన తేనె యదేచ్ఛగా కల్తీకి గురవుతోంది. ఒకప్పుడు యునాని వైద్యంలో, ప్రజలు నాటు వైద్యంలో విపరీతంగా వాడే ఈ తేనెను ఇప్పుడు వాడాలంటేనే భయమేస్తోంది. దీనికి కారణం కల్తీనే. మార్కెట్లో లభిస్తున్న అనేక బ్రాండ్ల తేనెలన్నీ చక్కెర పాకంతో తయారుచేసినవేనీ నిపుణులు చెబుతున్నారు. గుంటూరు జిల్లాలో వివిధ ప్రాంతాల్లో లభిస్తున్న స్వచ్ఛమైన తేనె కూడా కల్తీ అవుతోంది. తేదీ రంగులో ఉండి, అందులో బాగా కలిసిపోయే ఒక రకమైన ప్రక్టోజ్ ను చైనా నుంచి తెప్పించి వాడుతున్నట్టు తెలిసింది. ఇప్పటివరకు 10 నకిలీ వేనని ఇటీవల జర్మనీకి చెందిన ఒక ల్యాబ్ అధికారులు నిర్ధారణ చేశారు. రాష్ట్రంలో గిరిజన కార్పొరేషన్ విక్రయించే తేనెకు మంచి పేరుంది. అయితే ఇది అమ్మకం తక్కువగా ఉంటుంది. కల్తీ తేనే అమ్మకాలు జోరుగా సాగుతున్న తరుణంలో జిల్లాలో తేనెటీగల పెంపకం దారుల జీవనోపాధిపై దెబ్బ పడింది. ఒకప్పుడు గుంటూరు జిల్లాలో విస్తారంగా ఉన్న తేనెటీగల పెంపకం దారులు ఇప్పుడు కనుమరుగవుతున్నారు. దీనికి కారణం వారు కల్తీ తో పోటీ పడలేకపోవటమే. కల్తీని కట్టడి చేసి చట్టం రావాలని పలువురు కోరుతున్నారు...**

**గుంటూరు జిల్లా నేటి దినపత్రిక సూర్య బ్యూరో**

మార్కెట్‌లో విక్రయిస్తున్న ప్రముఖ బ్రాండ్ల తేనెలో 77 శాతం కల్తీవేనని సెంటర్ ఫర్ సైన్స్ అండ్ ఎన్విరాన్‌మెంట్ (సీఎస్‌ఈ) తేల్చింది. చాలా కంపెనీలు తేనెలో చక్కెర పాకం కలిపి విక్రయిస్తున్నట్టు స్పష్టం చేసింది. 13 రకాల ప్రముఖ బ్రాండ్లకు చెందిన తేనె నమూనాలను సేకరించిన సీఎస్‌ఈ జర్మనీలోని ల్యాబ్‌లో పరీక్ష చేయించగా.. దిగ్భ్రాంతి కలిగించే ఈ మోసం బయటపడింది. అడవుల నుంచి పట్టు, పుట్ట తేనెను సేకరించామంటూ రోడ్లపక్కన తేనె పేరిట బెల్లం పాకాన్ని పిండి ఇస్తున్న దానికీ.. ప్రముఖ బ్రాండ్ల పేరిట అమ్మే తేనెకు ఏ మాత్రం తేడా కనిపించడం లేదని ప్రకటించింది.

**ఎన్ఎంఆర్ పరీక్షల్లో ఏం తేలిందంటే..**

తేనెలో ఏయే రకాల చక్కెర పాకాలను కలుపుతున్నారనేది గుర్తించడానికి న్యూక్లియర్ మాగ్నటిక్ రెసోనాన్స్ (ఎన్ఎంఆర్) పరీక్ష నిర్వహిస్తారు. దేశంలో ఇటువంటి పరీక్షా కేంద్రాలు లేకపోవడం సీఎస్‌ఈ సేకరించిన నమూనాలను జర్మనీకి పంపింది. తేనెలో సీ–3 సుగర్‌ను ఎక్కువ కలుపుతున్నట్టు ఆ పరీక్షల్లో తేలింది. దీనిని చైనా నుంచి పెద్దఎత్తున దిగుమతి చేసుకుంటున్నారని సీఎస్‌ఈ ప్రకటించింది. ఆ సంస్థ నివేదిక ప్రకారం చైనా కంపెనీలు ఫ్రక్టోజ్ సిరప్ పేరిట చక్కెర పాకాన్ని భారత్‌కు పంపిస్తున్నాయి. ఏటా చైనా నుంచి సుమారు 10 వేల మెట్రిక్ టన్నుల ఫ్రక్టోజ్ దిగుమతి అవుతోంది. దీనిని స్వల్ప మోతాదులో ఉండే తేనెతో కలిపి విక్రయిస్తున్నట్టు సీఎస్‌ఈ తేల్చింది. ఈ నేపథ్యంలోనే మార్కెట్‌లో విక్రయిస్తున్న ప్రముఖ బ్రాండ్ల తేనెలన్నీ కల్తీవేనంటూ ఓ స్వచ్ఛంద సంస్థ సుప్రీంకోర్టులో ప్రజా ప్రయోజన వ్యాజ్యాన్ని దాఖలు చేసింది. దీనికి మరికొన్ని సంస్థలు కూడా గొంతు కలిపాయి.

**కల్తీని గుర్తించడం ఎలా?**

తేనె సీసాల లేబుల్‌పై ముద్రించి ఉండే కాంపొనెంట్స్ ఏమిటనేది గుర్తించాలి. అందులో వాడిన ముడి పదార్థాలేమిటో పరిశీలించాలి. మూత తీసేప్పుడు చిన్నపాటి శబ్దం (సోడా బాటిల్ మూత తీసేప్పుడు వచ్చే శబ్దం మాదిరి) వస్తే అదిమంచిది కానట్టే. బాటిల్ లోపల పులియటం (ఫెర్మంటేషన్) జరిగితే ఈ శబ్దం వస్తుంది. వెనిగర్ కలిపిన నీళ్లలో తేనెను వేసినప్పుడు నురగ వస్తే అది మంచిది కాదు. తేనెను మరగబెట్టినా ఆవిరి కాదు. బొటన వేలిపై ఒక బొట్టు తేనె వేసుకున్నప్పుడు కొన్ని సెకన్ల పాటు అయినా కదలకుండా ఉండాలి.

**తేనెటీగల పెంపకందారుల జీవనోపాధికి గండి**

కల్తీ తేనె వల్ల తేనెటీగల పెంపకందారుల జీవనోపాధి దెబ్బతింటోంది. రాష్ట్రంలో గిరిజన కార్పొరేషన్ విక్రయించే తేనెకు మంచి పేరుంది. అయినా అమ్మకాలు మాత్రం తక్కువే. తేనెటీగల పెంపకందారులు కల్తీతో పోటీ పడలేకపోతున్నారు. కల్తీ తేనె ధర తక్కువ. తేనెటీగలు పెంచి ఉత్పత్తి చేసే తేనె ధర ఎక్కువగా ఉంటుంది.

**కల్తీని కట్టడి చేసే చట్టం రావాలి**

కరోనా నేపథ్యంలో తేనె వినియోగం పెరిగింది. ఈ పరిస్థితిని సొమ్ము చేసుకునేందుకు కంపెనీలు పోటీ పడుతున్నాయి. దానిలో భాగమే కల్తీ. దీన్ని కట్టడి చేసేందుకు కేంద్ర ప్రభుత్వం చట్టాన్ని రూపొందిస్తోంది. వాస్తవానికి అది గత ఏడాది జూలైలో అమల్లోకి రావాల్సి ఉంది. త్వరలో ఆ చట్టం అమల్లోకి వస్తే కల్తీని కట్టడి చేయవచ్చు. చెరకు, వరి, మొక్కజొన్న, బీట్రూట్, గోధుమల నుంచి కూడా సుగర్ సిరప్ తయారు చేసి తేనెలో కలుపుతున్నట్టు తెలుస్తోంది.




పది సంవత్సరాలు పూర్తిచేసుకున్న

# జీ తెలుగు ఓంకారం ఆధ్యాత్మిక ప్రయాణం

**విజయవాడ, డిసెంబర్ 15, మేజర్ న్యూస్ :** తెలుగు ఇండస్ట్రీలో అత్యంత వినోదాత్మక ఛానల్స్ లో ఒక టైన జీ తెలుగు ఎప్పుడూ విలక్షణమైన ఫిక్షన్, నాన్ ఫిక్షన్ షోలు, బ్లాక్ బస్టర్ సినిమాలు, ఆధ్యాత్మిక, భక్తి కార్యక్రమాలతో ముందుంటుంది. జీ తెలుగు అత్యంత ప్రసిద్ధ ఆధ్యాత్మిక, భక్తి కార్యక్రమాలలో ఒకటైన ఓంకారం విజయవంతంగా పదేళ్ళు పూర్తి చేసుకుంది. ప్రేక్షకుల్లో భక్తిభావం నింపే ఓంకారం ప్రతిరోజు ఉదయం 8 గంటలకు, మీ జీ తెలుగులో! 2003 డిసెంబర్ 12న ప్రారంభమైన ఈ కార్యక్రమంలో దేవిశ్రీ గురూజీ భక్తులకు ఆధ్యాత్మిక సమాచారాన్ని అందిస్తున్నారు. ఓంకారం జ్యోతిషం, ఆధ్యాత్మికత గురించి సమాచారాన్ని అందించే ఆధ్యాత్మిక కార్యక్రమంగా ప్రేక్షకులను ఆకట్టుకుంటోంది. ఈ షోలో దేవిశ్రీ గురూజీ రామల శాస్త్రం ఆధారంగా జ్యోతిష్య పరిష్కారాలను అందిస్తున్నారు. పూజలు ఎలా చేయాలి? వాటి ప్రయోజనాలు ఎలా పొందాలి? జాతకంలో ఎదురయ్యే అడ్డంకులను ఎలా అధిగమించాలి? వ్యాపారంలో ఎలా వృద్ధి సాధించాలి తోపాటు ఇతర జ్యోతిష్య ప్రశ్నలకూ ఈ కార్యక్రమం ద్వారా గురూజీ సమాధానాలు అందిస్తున్నారు. యాంకర్ ప్రియ ఈ కార్యక్రమానికి 10 సంవత్సరాల నుంచి వ్యాఖ్యాతగా వ్యవహరిస్తున్నారు. ఈ ఆధ్యాత్మిక ప్రయాణం తాజాగా పది సంవత్సరాలు పూర్తి చేసుకుంది. పీసీఆర్, కెమెరా విభాగంలోని టెక్నీషియన్లు ఆరంభం నుంచి ఈ కార్యక్రమంలో భాగస్వాములయ్యారు. తెలుగు ప్రేక్షకులు ఈ కార్యక్రమాన్ని అమితంగా ఆదరిస్తూ విజయవంతంగా కొనసాగడంలో తోడ్పడ్డారు. ఈ కార్యక్రమం 10 సంవత్సరాలు పూర్తి చేసుకున్న సందర్భంగా యాంకర్ ప్రియ మాట్లాడుతూ– "ఓంకారం'... కేవలం ఆధ్యాత్మిక కార్యక్రమం మాత్రమే కాదు. ప్రతినిత్యం ఆరోజు తిథి, వార, నక్షత్రాలను తెలియజేయడం, ఆరోజు ఏ దైవనామ స్మరణ చేస్తే ఏ ఫలితం కలుగుతుందీ, మంచిమాట, ఒక ఫోన్ కాలర్ సమస్యకు పరిష్కారం తెలపడం, నీతితో కూడిన చిన్నకథ, వాస్తుకు సంబంధించిన పరిష్కారాన్ని తెలియజేయడం, ఆయుర్ క్షేమంలో మన ప్రకృతి అందించిన సంపద ద్వారా మన ఆరోగ్యాన్ని సంరక్షించుకునే మార్గం, ప్రతినిత్యం ఆచరించాల్సిన పరిహారం... ఇలా అన్నింటినీ కలగలిపి డా.దేవిశ్రీ గురూజీ అందిస్తున్న 'ఓంకారం' కార్యక్రమం అత్యంత ప్రేక్షకాదరణ పొందడం నిజంగా సంతోషించదగిన విషయం. ఇటువంటి కార్యక్రమానికి నేను ఇన్నేళ్ళుగా యాంకర్ గా కొనసాగడం నా అదృష్టమనే చెప్పాలి' అన్నారు.

## 17 న సామాజిక సాధికార బస్సు యాత్ర



**చంద్రర్లపాడు, డిసెంబర్ 15, మేజర్ న్యూస్:** 17 వ తేదీ, ఆదివారం నందిగామ పట్టణంలో జరగనున్న సామాజిక సాధికార బస్సు యాత్రను విజయవంతం చేయాలని శాసనమండలి సభ్యులు డాక్టర్ మొండితోక అరుణ్ కుమార్ పిలుపునిచ్చారు.చంద్రర్లపాడు గ్రామంలోని తునికిపాటి ఫంక్షన్ హాల్ లో మండల వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ ముఖ్య నాయకులతో శాసనమండలి సభ్యులు డాక్టర్ మొండితోక అరుణ్ కుమార్ శుక్రవారం సన్నాహక సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా డాక్టర్ మొండితోక అరుణ్ కుమార్ మాట్లాడుతూ ముఖ్యమంత్రి జగన్ మోహన్ రెడ్డి ఎంతో ప్రతిష్టాత్మకంగా చేపట్టిన సామాజిక సాధికార బస్సు యాత్రకు నియోజకవర్గంలోని అన్ని గ్రామాల నుండి వేలాదిగా తరలిరావాలని పిలుపునిచ్చారు. వైయస్ఆర్ సీపీ ప్రభుత్వంలో ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీ వర్గాలకు పెద్ద పీట వేసినట్లు వెల్లడించారు. ముఖ్యమంత్రి వైయస్ జగన్ మోహన్ రెడ్డి అమలు చేసిన సంక్షేమ పథకాలతో జనాభాలో 60 శాతానికి పైగా ఉన్న ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీ వర్గాల కుటుంబాలకు లబ్ధి చేకూరినట్లు వివరించారు. అదేవిధంగా జగనన్న సంక్షేమ పాలనలో ప్రతి గ్రామానికి 15 కోట్లకు పైగా అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాలు జరిగాయని తెలిపారు. స్థానిక నాయకులు ప్రతి గ్రామంలోని ప్రతి ఇంటికి వెళ్లి సామాజిక సాధికార బస్సు యాత్రకు ప్రజలను ఆహ్వానించాలని సూచించారు.ఈ కార్యక్రమాల్లో స్థానిక ప్రజాప్రతినిధులు, పలు గ్రామాల సర్పంచులు, ఎంపీటీసీలు, ముఖ్య నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

## స్టేజ్-4 న్యూరో ఎండోక్రిన్ క్యాన్సర్‌కు ఏవోఐలో విజయవంతంగా చికిత్స



**విజయవాడ మేజర్ న్యూస్ :** అత్యంత అరుదైన, తీవ్రమైన స్టేజ్-4 న్యూరో ఎండోక్రిన్ క్యాన్సర్ వ్యాధితో బాధపడుతున్న మహిళకు అమెరికన్ ఆంకాలజీ వైద్యులు విజయవంతంగా చికిత్స నిర్వహిస్తున్నారు. వినుకొండకు చెందిన 42 ఏళ్ల మహిళ తీవ్రమైన రోగ లక్షణాలతో మంగళగిరి ఏవోఐకి వచ్చారు. పరీక్షల అనంతరం సిగ్మోయిడ్ కోలన్ లో అల్సెరోప్రొలిఫెరేటివ్ పెరుగుదల ఉన్నట్లు, బయాప్సీ ద్వారా గ్రేడ్-3 న్యూరో ఎండోక్రిన్ కార్సినోమాగా నిర్ధారించారు. ఏవోఐ మెడికల్ డైరెక్టర్, సీనియర్ మెడికల్ ఆంకాలజిస్ట్ ఎన్. సుబ్బారావు, కన్సల్టెంట్ మెడికల్ ఆంకాలజిస్ట్ డాక్టర్ సృజన జోగాల ఆధ్వర్యంలో ఈ ఏడాది జులైలో పేషంటుకు చికిత్స ప్రారంభించారు. పేషెంటుకు మొత్తం ఆరు సైకిళ్ల కీమోథెరపీ అందించారు. నవంబరులో పీఈటీ సిటీ స్కాన్ చేయగా, వ్యాధి దాదాపు పూర్తి నిష్క్రియాత్మకంగా కనిపించింది. అత్యంత క్లిష్టమైన ఈ కేసులో విజయవంతంగా చికిత్సానందించడం ఏవోఐలో క్యాన్సర్ సంరక్షణ శ్రేష్ఠతను రుజువుచేస్తుంది.

## క్రీడా పోటీలలో విజేతలకు ఎమ్మెల్యే బహుమతులు



**నందిగామ, డిసెంబర్ 15, మేజర్ న్యూస్:** పట్టణంలోని ప్రభుత్వ బాలికల పాలిటెక్నిక్ కళాశాలలో నిర్వహించిన 26 వ ఇంటర్ పాలిటెక్నిక్ స్పోర్ట్స్ అండ్ గేమ్స్ ఫర్ గర్ల్స్ రీజినల్ లెవెల్ పోటీలలో గెలుపొందిన విజేతలకు శాసనసభ్యులు డాక్టర్ మొండితోక జగన్ మోహన్ రావు శుక్రవారం బహుమతులను ప్రదానం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ క్రీడల్లో పాల్గొంటే మానసికోల్లాసం కలుగుతుందని అంతేకాకుండా భవిష్యత్తులో ఉద్యోగావకాశాల్లో కూడా క్రీడాకారులకు తగిన ప్రాధాన్యం లభిస్తుందని వివరించారు. విద్యార్థులకు చదువు ఎంత అవసరమో క్రీడలు కూడా అంతే అవసరమని చెప్పారు. గ్రామీణ ప్రాంత విద్యార్థుల్లో దాగి ఉన్న ప్రతిభను వెలికి తీసేందుకే పాలిటెక్నిక్ కళాశాల ఆధ్వర్యంలో పలు విభాగాల్లో ఆటల పోటీలు నిర్వహించారని.. గెలుపోటములతో సంబంధం లేకుండా, క్రీడాకారులంతా క్రీడా స్ఫూర్తితో ముందుకు సాగాలన్నారు. ముఖ్యమంత్రి వైయస్ జగన్ మోహన్ రెడ్డి కూడా క్రీడాకారులను ప్రోత్సహించేందుకు ఆడుదాం ఆంధ్రా పేరుతో డిసెంబర్ 26 నుంచి క్రీడా పోటీలను తలపెట్టారని గుర్తు చేశారు.ఈ కార్యక్రమంలో స్థానిక ప్రజాప్రతినిధులు, కళాశాల అధ్యాపకులు, వైయస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

## పట్టణంలో 13 వార్డులకు అధ్యక్షుల నియామకం



**గుడివాడ, మేజర్ న్యూస్:** గుడివాడ పట్టణంలో తొలివి దతలో 13వార్డులకు అధ్యక్షుల నియామకం పూర్తిచేసినట్టు జనసేన కార్యాలయం తెలిపింది. కోసూరి ఆంజనేయులు 7వవార్డు, గురుకుల వినోద్ కుమార్ 5 వవార్డు, శాంతి నాయుడు 6 వవార్డు బూరగడ్డ వెంకటేశ్వరరావు 29వవార్డు, కందికొండ దుర్గ 22వ వార్డు, వంగలపూడి రాము 31వ వార్డు, షేక్ హుస్సేన్ 26వ వార్డు, ముఖసిల రాజా 30 వవార్డు, పుచ్చకాయలు సురేష్ 26వ వార్డు, విన్నకోట చిరంజీవి 19వ వార్డు, సెగల సత్యనారాయణ 8వ వార్డు, జగదీష్ 17వ వార్డుకు అధ్యక్షులుగా నియమించినట్టు తెలిపారు. వీరికి పార్టీ ఇంఛార్జి బూరగడ్డ శ్రీకాంత్ నియామక పత్రాలు అందచేశారు. గుడివాడ పట్టణంలో త్వరలో అన్ని వార్డులు అధ్యక్షులను నియమించుకుని బలంగా పనిచేయుటకు జనసేన సిద్ధపడుతుందని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి కొడమల గంగాధర రావు, పట్టణ కమిటీ ఉపాధ్యక్షులు వేమూరి త్రినాథ్ ప్రధాన కార్యదర్శి సాయన రాజేష్, జనసేన సీనియర్ నాయకులు రామిశెట్టి మురళి, పందిళ్ళ వీరమ్మ, కమిటీ నాయకులు బుడమ రాజు, జేమ్స్, సుంకర వెంకట్, సాయికృష్ణా, వాసా నవీన్, వరుపుల శ్రీనివాసరావు, నరసయ్య, నవీన్ తదితరులు పాల్గొన్నారు.

## మునుపెన్నడూ లేనంత మెరుగ్గా సోచ్ రెడ్ డాట్ సేల్




**విజయవాడ మేజర్ న్యూస్ :** మునుపెన్నడూ లేనంత మెరుగ్గా సోచ్ రెడ్ డాట్ సేల్ తిరిగి వచ్చింది. వివిధ రకాల ఎత్నిక్ వేర్ లుక్‌లను 50 శాతం తగ్గింపుతో అందిస్తోంది. ఎంతో ఆసక్తిగా ఎదురుచూస్తున్న ఈ రెడ్ డాట్ సేల్ నుండి, చీరలు, సల్వార్ సూట్లు, కుర్తాలు, కుర్తా సెట్లు, డ్రెస్ మెటీరియల్‌లు, ట్యూనిక్స్, కఫ్తాన్‌లతో సహా అన్ని సోచ్ లుక్‌లను ఎంపిక చేసుకోవడానికి సిద్ధంగా ఉండండి. ఈ ప్రత్యేక విక్రయం కేవలం షాపింగ్ అనుభవం మాత్రమే కాకుండా విస్తృత శ్రేణిలో 50 శాతం వరకు తగ్గింపును అందిస్తోంది. రెడ్ డాట్ సేల్ రూ. 749 నుండి ఎంపికల శ్రేణిని అందజేస్తుంది.

## సెంట్రమ్ మల్టీ విటమిన్, ప్రోటీన్ పౌడర్‌ల శ్రేణికి కాజల్ అగర్వాల్‌తో ప్రచారం




**విజయవాడ మేజర్ న్యూస్ :** ప్రపంచంలోనే నంబర్ వన్ మల్టీ విట మిన్ బ్రాండ్ సెంట్రమ్, భారతదేశంలో తన కొత్త శ్రేణి మల్టీ విటమిన్, ప్రొటీన్‌ల శ్రేణిని విడుదల చేసేందుకు బ్రాండ్ అంబాసిడర్‌గా నటి కాజల్ అగర్వాల్‌ను ప్రకటించింది. ప్రతి 10 మంది భారతీయుల్లో 8 మంది మల్టీ విటమిన్ లోపంతో సమస్యలు ఎదు ర్కొంటూ ఉండేందుకు అవకాశం ఉంది. కాజల్‌తో కలిసి సెంట్రమ్ క్యాం పెయిన్ సమతుల్య ఆహారం ప్రాముఖ్యతను, పోషకాహార అంతరాలను భర్తీ చేసేందుకు ఆహారంతో పాటు మల్టీ విటమిన్‌లను చేర్చడాన్ని ప్రోత్సహిస్తుంది. ఇది సెంట్రమ్ మద్దతుతో కాజల్ తన బహుళ పాత్రలను అంతరాయం లేకుండా నిర్వహించడాన్ని హైలైట్ చేస్తుంది.

## నష్టపోయిన వారిసహాయం చేయండి

ప్రముఖ సామాజిక సంస్థ బాల రక్షా భారత్ పిలుపు

**విజయవాడ, డిసెంబర్ 15, మేజర్ న్యూస్ :** మిచాంగ్ తుఫాను దక్షిణ భారతదేశంలో విధ్వంసానికి దారితీసింది. ముఖ్యంగా పాండిచ్చేరి, తమిళనాడులోని వివిధ జిల్లాలలతో పాటు ఆంధ్రప్రదేశ్‌లోని నాలుగు జిల్లాల్లో దాదాపు కోటి మంది ప్రజలు ప్రభావితమయ్యారు. ఎడతెరిపి లేకుండా కురుసిన వర్షాల కారణంగా చెన్నైలో వరదలు, వరదలు ఏర్పడి ఒడ్డున ఉన్న లోతట్టు ప్రాంతాలలో నీరు నిలిచిపోయింది. తమిళనాడులో 32,158 మంది, ఆంధ్రప్రదేశ్‌లో 9,500 సహా 41,000 మందికి పైగా ప్రజలు వారి నివాసాలు ఖాళీ చేయబడ్డాయి, తాత్కాలికంగా మకాం మార్చబడ్డారు. ఆం ధ్రప్రదేశ్ లో కనీసం 17 మంది మరణించారు. 4,967 ప్రజలను ప్రభుత్వ ఆశ్రయాలకు తరలించారు. చెత్త ప్రభావిత జిల్లాలకు పారిశుధ్య కార్మికులు మోహరించారు, గృహ / ఉపయోగ వస్తువులు, విద్యా సామగ్రికి భారీ నష్టం జరిగింది. ఈ ప్రభావిత ప్రాంతాలలో మా సహాయ ప్రయత్నాలను కేంద్రీకరించాల్సిన తక్షణ అవసరాన్ని మేము గుర్తించాము, బాల రక్షా భారత్‌లో మా లక్ష్యం పిల్లలు, వారి కుటుంబాల శ్రేయస్సు భద్రతపై దృష్టి సారించడం, ఈ విపత్తు అనేక మంది బలహీనుల జీవితాలకు తక్షణ ముప్పును కలిగిస్తుంది. ప్రభావిత ప్రాంతాలు. బాల రక్షా భారత్ ఆంధ్రప్రదేశ్‌లోని మచిలీపట్నం, నెల్లూరు, తమిళనాడులోని తిరువళ్లువర్, చెన్నై జిల్లాల్లో తక్షణ అవసరాలకు ప్రతిస్పందిస్తోంది. ఎంపిక చేయబడిన ప్రాంతాలు తీరప్రాంత జిల్లాలు, ఇక్కడ నీరు చొరబడటం వలన లోతట్టు ప్రాంతాలలో కూడా మౌలిక సదుపాయాల గృహాలు, గృహ, విద్యా సామగ్రి దెబ్బతిన్నాయి. ఈ విపత్తు వల్ల ప్రభావితమైన వారికి సత్వర సహాయాన్ని అందించడంలో మాతో చేతులు కలపాలని మేము మీడియా, మా అంకితభావం గల మద్దతుదారులకు పిలుపునిస్తున్నాము. ప్రతి విరాళం, ఎంత చిన్నదైనా, బాధితులకు ఆహారం, స్వచ్ఛమైన నీరు, ఆశ్రయం వంటి అవసరమైన సామాగ్రిని అందించడంలో మాకు సహాయం చేస్తుంది, అటువంటి సమయంలో చాలా బలహీనంగా ఉన్న పిల్లల శ్రేయస్సును నిర్ధారించడంపై ప్రత్యేక దృష్టి పెడుతుంది. ప్రస్తుతం బాధల్లో ఉన్న వారి జీవితాలలో మార్పు తీసుకురావడంలో మాతో చేరండి. మీ మద్దతు జీవితాలను పునర్నిర్మించడంలో సహాయపడుతుంది, మైచాంగ్ తుఫాను తర్వాత కష్టాల్లో ఉన్నవారికి ఆశను పునరుద్ధరించవచ్చు. విరాళం, వివరాలు, మా సహాయ చర్యలపై మరింత సమాచారం కోసం, దయచేసి మా వెబ్‌సైట్ www.balrakshabharat.orgని సందర్శించాలని కోరారు.

## గ్లోబల్‌గా మారిన అపర్ణ ఎంటర్‌ప్రైజెస్

**విజయవాడ మేజర్ న్యూస్ :** భారతదేశంలో అత్యంత వేగంగా అభివృద్ధి చెందుతున్న నిర్మాణ సామగ్రి తయారీదారు అపర్ణ ఎంటర్‌ప్రైజెస్ లిమిటెడ్, యుపీవీసీ డోర్స్, విండోస్ బ్రాండ్, ఓకోటెక్‌తో వ్యూహాత్మకంగా ఆగ్నేయాసియా మార్కెట్‌లలోకి ప్రవేశించింది. ఉత్తర భారత మార్కెట్, భూటాన్‌లోకి విజయవంతంగా ప్రవేశించిన తర్వాత, వియత్నాం, బంగ్లాదేశ్, శ్రీలంక, నేపాల్‌లలోకి అపర్ణ ఎంటర్‌ప్రైజెస్ ప్రవేశించటంతో భవిష్యత్తులో ఓకోటెక్ యొక్క మొత్తం ఆదాయానికి 20 శాతం సహకరించవచ్చు. ప్రపంచ స్థాయిలో యుపీవీసీ తలుపులు, కిటికీల కోసం పెరుగుతున్న డిమాండ్‌ను తీర్చాలనే ఒక వ్యూహాత్మక లక్ష్యంతో ఈ విభిన్న మార్కెట్‌లలోకి కంపెనీ ప్రవేశించింది.



అమరజీవి పొట్టి శ్రీరాములు ప్రాణత్యాగంతోనే

## దేశంలో భాషా ప్రయుక్త రాష్ట్రాలు : డా. కొల్లూరి చిన్నా

**మచిలీపట్నం, మేజర్‌న్యూస్ :** పట్టణ ఆర్యవైశ్య సంఘం ఆధ్వర్యంలో స్థానిక శ్రీ వాసవి ప్రార్ధన మందిరంలో అమరజీవి పొట్టి శ్రీరాములు 71వ వర్ధంతి ఘనంగా నిర్వహించారు. అఖిలభారత ఆర్యవైశ్యుల పరిరక్షణ సమితి వ్యవస్థాపకులు, పట్టణ ఆర్యవైశ్య సంఘం అధ్యక్షులు డా. కొల్లూరి చిన్నా అమరజీవి పొట్టి శ్రీరాములు చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనమైన నివాళులర్పించారు. ఈ సందర్భంగా డా. కొల్లూరి చిన్నా మాట్లాడుతూ ప్రత్యేక ఆంధ్ర రాష్ట్రం కోసం 58 రోజులు కఠోర దీక్ష చేసి తన ప్రాణాలను అర్పించిన పొట్టి శ్రీరాములు ఆంధ్ర రాష్ట్ర ప్రజల హృదయాల్లో చిరస్మరణీయులు అని పొట్టి శ్రీరాములు ఆత్మ బలిదానంతోనే దేశంలో భాషా ప్రయుక్త రాష్ట్రాలు ఏర్పడ్డాయని అన్నారు. ఈ కార్యక్రమంలో పట్టణ ఆర్యవైశ్య సంఘం ఉపాధ్యక్షులు కొల్లిపర నరసింహారావు, చిట్టూరి పశుపతినాథ్ బాబు కార్యదర్శి జవాజి నాగు, సభ్యులు పొదర్తి శ్రీను, తుమ్మలపల్లి సుధీర్, జల్లూరి సాంబ, శ్రీ వాసవి క్షేత్రం ప్రధాన అర్చకులు స్వర్ణ సాయిబాబు, ముత్యాలమ్మ గుడి నిర్వాహకులు తోటపైడేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

## పేదలకు చీరలు పంపిణీ చేసిన గన్నే ప్రసాద్ (అన్న)



**రెడ్డిగూడెం, మేజర్ న్యూస్ :** మండలం కేంద్రంలో గల "ఫ్రెండ్స్ సర్వీస్ సొసైటీ" స్వచ్ఛంద సేవా సంస్థ కార్యాలయంలో టిడిపి రాష్ట్ర కార్యదర్శి గన్నే ప్రసాద్ (అన్న) పేదలైన 100 మందికి చీరలు పంపిణీ చేశారు. తురకా అంకమ్మ కు 20 వేల రూపాయలు ఆర్థిక సహాయం అందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ క్రిస్మస్, నూతన సంవత్సరం, సంక్రాంతి పర్వదినాలను ప్రజలందరూ సంతోషంగా జరుపుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో టిడిపి యువ నాయకులు ఉయ్యూరు వెంకటేశ్వరరెడ్డి,టిడిపి మండల మాజీ అధ్యక్షుడు పాలంకి సురేష్ రెడ్డి, బందారు కొండా, కందుకూరు నాగేశ్వరరావు, పూల వెంకటేశ్వరావు, ఫ్రెండ్స్ సర్వీస్ సొసైటీ అధ్యక్షుడు చాట్ల విజయ్ కుమార్, హన్న, తదితరులు పాల్గొన్నారు.

## టీడీపీ కార్యకర్త వైద్య ఖర్చులకు గన్నే ప్రసాద్ (అన్నా) ఆర్థిక సాయం



**జి.కొండూరు మేజర్ న్యూస్ :** మండలం, మునగపాడు గ్రామంలో తెలుగు దేశం పార్టీ కార్యకర్త శీలం శేషురెడ్డి గత కొంత కాలంగా అనారోగ్యంతో బాధపడుతున్నరన్న సమాచారంతో శేషు రెడ్డి స్వగృహం వద్ద పరామర్శించి వైద్య ఖర్చుల నిమిత్తం 1,00,000 ఆర్థిక సాయం అందించిన టీడీపీ రాష్ట్ర కార్యదర్శి గన్నే ప్రసాద్ ( అన్నా )తెలుగుదేశం పార్టీ కార్యకర్తల పార్టీ అని కార్యకర్తల కృషి వల్లే నాయకులు అంచెలంచెలుగా ఎదిగారని కార్యకర్తలకు ఏ కష్టం వచ్చినా అండగా నిలవాల్సిన భాధ్యత నాయకులదేనని, విస్మరిస్తే నాయకులు పతనం అవుతారని హితవు పలుకుతూ కార్యకర్తలకు ఏ కష్టం వచ్చినా అండగా నిలుస్తామని అదే పార్టీ సిద్ధాంతం తన సిద్ధాంతం కుడానని గన్నే ప్రసాద్(అన్నా) తెలిపారుఈ కార్యక్రమంలో మునగపాడు గ్రామ పార్టీ అధ్యక్షుడు చిట్టెం వెంకటేశ్వరరావు, మండల పార్టీ మాజీ ఉపాధ్యక్షులు రామిశెట్టి శ్రీనివాసరావు, గ్రామ బిటీడీపీ కన్వినర్ చల్లా వీరాంజనేయులు, తదితరులు పాల్గొన్నారు.

# ఠాగూర్ స్మారక గ్రంథాలయంలో పొట్టి శ్రీరాములు వర్ధంతి



**విజయవాడ, మేజర్ న్యూస్ :** గవర్నర్ పేటలోని గల ఠాగూర్ స్మారక గ్రంథాలయంలో పొట్టి శ్రీరాములు వర్ధంతి కార్యక్రమన్ని నిర్వహించారు. కార్యక్రమంలో భాగంగా శ్రీరాములు చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. కార్యక్రమానికి ముఖ్యఅతిథి గా గ్రంథాలయ చైర్పర్సన్ పూర్ణమ్మ, కృష్ణా జిల్లా గ్రంథాలయ సంస్థ యా.డీ.సీ బి.విజయ కుమార్ పాల్గొన్నారు. అనంతరం అతిధులు మాట్లాడుతూ పొట్టి శ్రీరాములు (1901 మార్చి 16 – 1952 డిసెంబరు 15) ఆంధ్ర రాష్ట్రం ఏర్పాటు కొరకు ఆమరణ నిరాహారదీక్ష చేసి, ప్రాణాలర్పించి, అమరజీవియైన మహాపురుషుడని అన్నారు. భాషాప్రయుక్త రాష్ట్రాల ఏర్పాటుకు కారణభూతుడైనవాడు. మహాత్మా గాంధీ బోధించిన సత్యము, అహింస, హరిజనోద్ధరణ అనే ఆశయాలకొరకు జీవితాంతం కృషిచేసిన మహనీయుడని అన్నారు.. పొట్టి శ్రీరాములు 1901 మార్చి 16న మద్రాసు, జార్జిటౌన్, అణ్ణాపిళ్ళే వీధిలోని 165వ నంబరు ఇంటిలో గురవయ్య, మహాలక్ష్మమ్మ దంపతులకు జన్మించాడు. వారి పూర్వీకులది ప్రస్తుత ప్రకాశం జిల్లాలోని కనిగిరి ప్రాంతంలోని పడమటిపల్లె గ్రామమని, ఇరవై యేళ్ళ వరకు శ్రీరాములు విద్యాభ్యాసం మద్రాసులోనే జరిగిందన్నారు. తరువాత బొంబాయిలో శానిటరీ ఇంజనీరింగు చదివాడు. తరువాత "గ్రేట్ ఇండియన్ పెనిన్సులర్ రైల్వే"లో చేరి దాదాపు నాలుగేళ్ళు అక్కడ ఉద్యోగం చేసాడు పొట్టి శ్రీరాములు 1930లో ఉప్పు సత్యాగ్రహంలో పాల్గొని జైలుశిక్ష అనుభవించారన్నారు. తర్వాత మళ్ళీ 1941-1942 సంవత్సరాల్లో సత్యాగ్రహాలు, క్విట్ ఇండియా ఉద్యమాల్లో పాల్గొనడం వల్ల మూడుసార్లు జైలుశిక్ష అనుభవించాడు. 1985లో ప్రచురింప బడిన ఆంధ్ర ఉద్యమం కమిటీ అధ్యయనంలో పొట్టి శ్రీరాములు – మహాత్మా గాంధీల మధ్య అనుబంధం గురించి ఇలా వ్రాయబడింది. – "సబర్మతి ఆశ్రమంలో శ్రీరాములు సేవ చరిత్రాత్మకమైనది. ప్రేమ, వినయం, సేవ, నిస్వార్థత లు మూర్తీభవించిన స్వరూపమే శ్రీరాములు. అతని గురువు ప్రపంచానికి గురువు, సత్యాన్ని అహింసను ఆరాధించే ప్రేమమూర్తి. దరిద్ర నారాయణుల ఉద్ధతికి అంకితమైన మహనుభావుడు..... శ్రీరాములు". ఈ కార్యక్రమంలో విద్యార్థులు పాఠకులు, కార్యాలయ జేపి రామారావు, జిల్లాలో గల గ్రంథాలయాల సిబ్బంది, ఠాగూర్ గ్రంథాలయ అధికారిని కే రమాదేవి సిబ్బంది జి.ఉమారాణి, వై. ధనలక్ష్మి, డి. రమేష్ కె.రాంబాబు, జె.శంకర్ ఈ జి స్ వి కుమార్, ఫణిబాబు, దుర్గమ్మ,సునీత, శ్రీను పాల్గొన్నారు.

# రాబోయే ఎన్నికల్లో టీడీపీ అధికారం చేపట్టడం ఖాయం

**పెడన, మేజర్ న్యూస్ :** ఎన్నికలు ఎప్పుడు జరిగినా తెలుగుదేశం జనసేన పొత్తుతో టిడిపి అధికారంలోకి రావడం ఖాయమని బిసి ఫైనాన్స్ కార్పొరేషన్ మాజీ చైర్మన్ బొడ్డు వేణుగోపాలరావు అన్నారు ఈ మేరకు స్థానిక ఎన్టీఆర్ కాలనీలో బాబు షూరిటీ భవిష్యత్తుకు గ్యారంటీ కార్యక్రమాన్ని తమ పార్టీ నాయకులతో కలిసి నిర్వహించారు ఈ సందర్భంగా బొడ్డు మాట్లాడుతూ మోసపోయిన ఆంధ్రుడికి ఆశాదీపం పేదవారిని ధనవంతులుగా మార్చే.. కార్యక్రమమే బాబు షూరిటీ భవిష్యత్తుకు గ్యారెంటీ అని అన్నారు. తెలుగుదేశం పార్టీ జనసేన పార్టీల ఉమ్మడి మేనిఫెస్టో5 కోట్ల ఆంధ్రుల "భవిష్యత్తు కు గ్యారెంటీ" ఇస్తూ తెలుగుదేశంపార్టీ, జనసేన పార్టీలు హామీలుగా ఇస్తున్న పథకాలు మహాశక్తి, యువ గళం, అన్నదాత, ఇంటింటికి నీరు, బీసీలకు రక్షణ చట్టం, పూర్ టు రిచ్, లాంటి పథకాలు ఉన్నాయన్నారు.వైసిపి అధికారంలోకి వచ్చి నాలుగున్నర ఏళ్ల తర్వాత ప్రజలు సొమ్ముతో ప్రజలను ఇబ్బదులకు గురిచేసే బస్సు యాత్ర, తుస్సు యాత్రలను నమ్మి మోసపోరని చెప్పారు.



ఎప్పుడు ఎన్నికలు వచ్చినా జనాలుతెలుగుదేశం పార్టీనే గెలిపించి, మళ్లీ "బాబు"నే ముఖ్యమంత్రిని చేయాలన్న తపన,ఆతృతలో వున్నారని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో పట్టణ తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడు యక్కల శ్యామలయ్య, కమ్మగంటి వెంకటేశ్వరరావు, వేలికట్ల ప్రసాద్,మల్ల రమేష్, మోదుగుమూడి సాంబశివరావు, జగన్మోహనరావు, చిరంజీవి పాల్గొన్నారు.

# ప్రతిభగల క్రీడాకారులను ప్రోత్సహించడానికే 'ఆడుదాం-ఆంధ్రా'

**జి.కొండూరు మేజర్ న్యూస్ :** యువతకు చదువు ఒక్కటే కాదు.. క్రీడలు కూడా ఉండాలి. అందుకే ప్రభుత్వం 'ఆడుదాం ఆంధ్ర' ద్వారా పెద్ద ఎత్తున క్రీడ శక్తిని పెంపొందిస్తోందని మైలవరం శాసనసభ్యులు వసంత వెంకట కృష్ణప్రసాదు పేర్కొన్నారు మైలవరం మండలంలోని చంద్రాల గ్రామంలో 'ఆడుదాం ఆంధ్రా' కిట్లను ఆయన గురువారం క్రీడాకారులకు పంపిణీ చేశారు. క్రీడాకారులను అభినందించారు. వారికి శుభాకాంక్షలు తెలిపారు ఎమ్మెల్యే వసంత కృష్ణప్రసాద్ మాట్లాడుతూదాదాపు



నెలన్నర రోజుల పాటు ఈ పోటీలు ఉంటాయన్నారు. ఆరోగ్యకర జీవనశైలికి క్రీడలు ఎంతో ఉపయోగపడతాయన్నారు. గ్రామీణ ప్రాంతాల్లోని ప్రతిభ కలిగిన క్రీడాకారులను వెలుగులోకి తీసుకొచ్చేందుకు ఈ క్రీడలు మేలు చేస్తాయన్నారు. ఈ పోటీల నిర్వహణలో అన్ని ప్రభుత్వ శాఖలు భాగమవుతాయన్నారు. క్రీడాకారులకు అవసరమైన స్పోర్ట్స్ కిట్లను పంపిణీ చేస్తున్నట్లు పేర్కొన్నారు. స్థానిక ప్రజాప్రతినిధులు, వైసీపీ నాయకులు పాల్గొన్నారు.

# కుంగిన కోడూరు- అవనిగడ్డ ప్రధాన రహదారి



ఇబ్బందులు పడుతున్న వాహనదారులు

**అవనిగడ్డ మేజర్ న్యూస్ :** అవనిగడ్డ– కోడూరు రహదారి కొద్దిమేర కుంగడంతో వాహనదారులు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. అవనిగడ్డ–కోడూరు నడుమ 13 కి.మీ మేర రహదారి ఉండగా ఈ రహదారి శిదిలావ్యవస్థకు చేరడంతో గత 3 సంవత్సరాలుగా అధికార పార్టీ నేతలు రోడ్డు నిర్మాణానికి నిధులు మంజూరు అయ్యాయి, త్వరలో పనులు ప్రారంభిస్తాం అంటూ చెప్పుకుంటూ వస్తున్నారు. ఈ తరుణంలో గత సంవత్సరం అక్టోబర్ 20 న రాష్ట్ర ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి సైతం అవనిగడ్డ –కోడూరు ప్రధాన రహదారి అభివృద్ధికి 35 కోట్లు మంజూరు చేస్తున్నట్లు అవనిగడ్డ ప్రభుత్వ డిగ్రి కళాశాల క్రీడా మైదానంలోని బహిరంగ సభా ముఖంగా తెలియచేసినప్పటికి రహదారి అభివృద్ధి పనులు మాత్రం మచ్చుకైనా చేపట్టలేదు. దీంతో అవనిగడ్డకు కిలో మీటరన్నర దూరం వ్యవధిలో పంట కాలువ పక్కగా



ప్రధాన రహదారి కుంగడంతో ఆర్ అండ్ బి అధికారులు వెంటనే చర్యలు చేపట్టి ఎర్ర జెండాలను పాతి కుంగిన రహదారి ప్రాంతంలో పీపాలను ఏర్పాటు చేశారు. వంద అడుగులు పైగా ప్రధాన రహదారి కుంగడంతో వాహనదారులు ఏ క్షణంలో ఏం జరుగుతుందో అని రహదారిపై ప్రయాణించాలంటే భయాందోళనకు గురౌతున్నారు. ప్రజాప్రతినిధులు, అధికారులు స్పందించి రహదారిని అభివృద్ధి చేసి ఏ విధమైన ప్రాణ, వాహన నష్టాలు జరగకుండా చూడాలని కోరుతున్నారు.

# రోడ్డు విస్తరణలో బాధితులను బెదిరిస్తున్న వైకాపా నాయకులు : దూళిపాళ్ల



పొన్నూరు మేజర్ న్యూస్ : రోడ్డు విస్తరణలో నియమాలకు అతిక్రమించి వ్యవహరిస్తున్న అధికారుల తీరు సంతృప్తికరంగా లేదని సంగం డైరీ చైర్మన్ ధూళిపాళ్ల నరేంద్ర కుమార్ పేర్కొన్నారు. అభివృద్ధి పేరిట రోడ్డు విస్తరణ కోసమని పొన్నూరు జిబిసి రోడ్డు విస్తరణ పేరుతో 150 కుటుంబాలను రోడ్డున పడేసి వారికి పరిహారం చెల్లించకుండా డ్రైవ్ ల నిర్మాణం చేపట్టడాన్ని ఆయన తప్పు పట్టారు. రోడ్డు విస్తరణలో సర్వం కోల్పోయిన బాధితులను రోడ్డు డ్రైన్ల నిర్మాణ పనులను శుక్రవారం ఆయ న పరిశీలించారు . ఈ సందర్భంగా ధూళిపాళ్ల మాట్లాడుతూ వైకాపా ప్రభుత్వం స్థానిక ఎమ్మెల్యే బాధితుల ఆస్తులను మున్సిపాలిటీకి రిజిస్ట్రేషన్ చేయకుండానే, పరిహారం కూడా ఇవ్వకుండానే సైట్ హ్యాండ్ ఓవర్ సర్టిఫికెట్ లేకుండానే పోలీసులను పెట్టి పనులు ఏ విధంగా చేపడతారాని ఆయన నిలదీశారు. పొన్నూరు మున్సిపాలిటీ పరిధిలో ని జి బి సి రోడ్డు విస్తరణ, డ్రైన్ పనులను పరిశీలించి అధికారుల తీరు పై ఆయన తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. చెల్లని టీడీఆర్ బాండ్లతో బాధితులను మోసం చేస్తారా, ప్రశ్నించిన వారిని బెదిరిస్తారా అంటూ ఆర్ అండ్ బి అధికారులను ప్రశ్నించారు. రోడ్డు విస్తరణలో నిర్వాసితులైన వారికి ప్రభుత్వం వెంటనే న్యాయం చేయాలని ఆయన డిమాండ్ చేశారు. అహంకారంతో కూడిన అధికారాన్ని ఎన్నాళ్లు సాగిస్తారంటూ ఆయన ప్రశ్నించారు. కార్యక్రమంలో పొన్నూరు పట్టణ అధ్యక్షులు పఠాన్ అహ్మద్ ఖాన్, పొన్నూరు నియోజకవర్గ మైనార్టీ అధ్యక్షులు పఠాన్ ఫైరోజ్ ఖాన్, పొన్నూరు పట్టణ ఎస్సీ సెల్ అధ్యక్షులు తోటకూర నరేష్, పొన్నూరు మండల పార్టీ అధ్యక్షులు బండ్లమూడి బాబూరావు, నియోజకవర్గ ఎలక్షన్ మేనేజ్మెంట్ ఫ్లోర్ లీడర్ మాదాల వెంకటేశ్వరరావు, చలంశెట్టి సీతారామ య్య, యరసాని శ్రీరామమూర్తి, కత్తుల రవి కిరణ్, యన్నం కిరణ్, తానికొండ లక్ష్మి నారాయణ, ఆరె వరప్రసాద్, కాగిత హరీష్, షేక్ బాజీ సాహెబ్, ఫైజుల్లా ఖాన్, లాడెన్, మరియు తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పాల్గొనడం జరిగింది.

# ఉద్యోగుల సమస్యలను వెంటనే పరిష్కరించాలి



గుంటూరు, మేజర్ న్యూస్ : ఉద్యోగుల సమస్యల పరిష్కారానికి ప్రతి మాసం మూడవ శుక్రవారం జరిగే స్పందన కార్యక్రమంలో అందిన ఫిర్యాదులను మనసు పెట్టి పరిష్కరించాలని జిల్లా సంయుక్త కలెక్టర్ జి.రాజకుమారి జిల్లా అధికారులను కోరారు. శుక్రవారం ఉదయం కలక్టరేట్ లోని ఎస్.ఆర్.శంకరన్ సమావేశ మందిరంలో జిల్లా జాయింట్ కలెక్టర్ జి.రాజకుమారి, డీఆర్ఓ కే.చంద్ర శేఖర రావు తో కలసి ప్రభుత్వ , అవుట్ సోర్సింగ్ ఉద్యోగుల నుండి 33 ఫిర్యాదులను స్వీకరించారు. ఈ సందర్భంగా జిల్లా సంయుక్త కలెక్టర్ జి.రాజకుమారి మాట్లాడుతూ ప్రతి మాసం మూడవ శుక్రవారం జరిగే ప్రభుత్వ ఉద్యోగుల సమస్యల పరిష్కారానికి జరిగే స్పందన కార్యక్రమానికి జిల్లా అధికారులందరు తప్పక హాజరు కావాలని ఆదేశించారు. ఉద్యోగుల సమస్యల పరిష్కారానికి అధికారులు మనసుపెట్టి పరిశీలించి వాటిని వెంటనే పరిష్కరించాలన్నారు. అంతకు ముందుగా గత మాసం వరకు అందిన ఫిర్యాదుల పరిష్కారం, పెండింగ్ ఫిర్యాదులపై సమీక్షించారు. వివిధ ప్రభుత్వ శాఖలలో పని చేస్తున్న ప్రభుత్వ ఉద్యోగులకు సంబంధించి ఇప్పటి వరకు 83 ఫిర్యాదులు అందాయని వాటిలో 77 ఫిర్యాదులు పరిష్కరింపబడిందన్నారు. పెండింగ్ లోని 6 ఫిర్యాదుల్లో రాష్ట్ర రోడ్డు రవాణా శాఖ-2, పంచాయతీ రాజ్, డిఆర్డిఏ, సోషల్ వెల్ఫేర్, జిల్లా ఖజానా కార్యాలయములకు సంబంధించి ఒక్కొక్కటి పెండింగ్ లో వున్న వాటిని కూడా వెంటనే పరిష్కరించాలన్నారు. ఈ రోజు స్పందనలో అందిన 33 ఫిర్యాదులను కూడా వచ్చే స్పందన కార్యక్రమం లోపు పరిష్కరించాలని జిల్లా జాయింట్ కలెక్టర్ జి.రాజకుమారి అధికారు లను కోరారు. ఈ కార్యక్రమంలో జిల్లా గిరిజన సంక్షేమ అధికారి ప్రభాకర్ రెడ్డి, డిఆర్డిఏ, హౌసింగ్ ప్రాజెక్ట్ డైరెక్టర్లు హరిహరనాథ్, వేణుగోపాల్, సాంఘిక సంక్షేమ శాఖ డి.డి మధుసూధన రావు, డిఎంహెచ్ఓ శ్రావణ బాబు, జిల్లా వ్యవసాయ అధికారి ఎన్.వెంకటేశ్వర్లు, జిల్లా కో-ఆపరేటివ్ అధికారి వీరా చారి, డిఎంహెచ్ఓ శ్రావణ్ కుమార్, సిపిఓ శైలజ, డిపిఓ శ్రీదేవి, స్టెప్ సి.ఇ.ఓ పల్లవి, తదితర జిల్లా అధికారులు పాల్గొన్నారు.

# అమరజీవి పొట్టి శ్రీరాములు - జిల్లా కలెక్టర్ వేణుగోపాల్ రెడ్డి



గుంటూరు, జిల్లా నేటి దినపత్రిక సూర్య బ్యూరో : అమరజీవి పొట్టి శ్రీరాములు గారి 71 వ వర్ధంతి సందర్భంగా శుక్రవారం ఉదయం హిందూ కాలేజ్ కూడలిలో గల శ్రీ పొట్టి శ్రీరాములు విగ్రహానికి జిల్లా కలెక్టర్ ఎం. వేణుగోపాల్ రెడ్డి, సంయుక్త కలెక్టర్ జి. రాజకుమారి, నగరపాలక సంస్థ కమిషనర్ కీర్తి చేకూరి లతో కలసి పూల మాలలు వేసి ఘన నివాళులు అర్పించారు. అనంతరం జిల్లా కలెక్టర్ ఎం. వేణుగోపాల్ రెడ్డి పాత్రికేయులతో మాట్లాడుతూ పొట్టి శ్రీరాములు తెలుగు మాట్లాడే ప్రజలలో ఒకరిగా స్వాతంత్ర్య ఉద్యమంలో గాంధీ గారి పిలుపు మేరకు అనేక ఉద్యమాల్లో పాల్గొని, తదుపరి స్వాతంత్ర్యం అనంతరం తెలుగు మాట్లాడే వారి కోసం ప్రత్యేక రాష్ట్రం కావాలని పోరాటం చేసిన మహనీయుడు పొట్టి శ్రీరాములు అని పేర్కొన్నారు. దాదాపుగా 58 రోజులు పాటు పూర్తిగా ఆమరణ నిరాహార దీక్ష కొనసాగించి అత్యంత నిజాయితీగా, అత్యంత చిత్తశుద్ధితో తను ఎంచుకున్న ఆశయం కోసం , తెలుగు ప్రజల కొరకు ప్రత్యేక రాష్ట్రం అవసరాన్ని, కేంద్ర ప్రభుత్వానికి కూడా అర్ధమయ్యేలా ఆమరణ నిరాహార దీక్షతో పోరాడి అశువులు బాసిన మహనీయుడున్న విషయం మనందరికీ తెలుసు. ఆ నేపథ్యంలోనే ఆయన చేసినటువంటి త్యాగాన్ని గుర్తించి, ఆయనను అమరజీవిగా గుర్తించుకుంటున్నామన్నారు. స్వాతంత్ర్య ఉద్యమంలో పాల్గొన్న మహనీయులు ఎంతోమందిలో మనందరికీ ఎప్పటికీ స్ఫూర్తిగా ఉండేటటువంటి కొంతమంది మహనీయులలో అమరజీవి శ్రీ పొట్టి శ్రీరాములు ముందు వరుసలో ఉంటారన్నారు. ఈ రోజు తెలుగు ప్రజలందరూ ఆయన వర్ధంతి సందర్భంగా ఆయనికి నివాళులు అర్పించి ఆయన ఆశయాలను ముందుకు తీసుకువెళ్దామని తెలియజేస్తున్నామన్నారు ఈ కార్యక్రమంలో డీఆర్ఓ కె. చంద్ర శేఖర రావు, సాంఘీక సంక్షేమ శాఖ డీడీ మధుసూధన రావు , బీసీ కార్పొరేషన్ ఈడి దుర్గాబాయి, జిల్లా అధికారులు, ప్రజలు పాల్గొన్నారు.

# కోల్పింగ్ సెంటర్ ఆధ్వర్యంలో సెమీ క్రిస్మస్ వేడుకలు



గుంటూరు మేజర్ న్యూస్ : గుంటూరు వసంతరాయపురంలోని కోల్ఫింగ్ సెంటర్లో శుక్రవారం సెమీ క్రిస్మస్ వేడుకలు ఘనంగా జరిగాయి. గుంటూరు పీఠాధిపతులు మోస్ట్ రేవరెండు డాక్టర్ చిన్న బత్తిని భాగ్యయ్య, కోల్ఫింగ్ సెంటర్ డైరెక్టర్ చింతపల్లి అబ్రహం, నెహ్రూయోకేంద్రం కోఆర్డినేటర్ కిరణ్ మై లు పాల్గొన్నారు. ఈ సందర్భంగా గుంటూరు బిషప్ భాగ్యయ్య మాట్లాడుతూ క్రీస్తు భగవానుడు ఈ భూలోకంలో ఒక కన్య ద్వారా జన్మించి మానవాళికి రక్షణను చేకూర్చారు. మానవాళి కోసం ఈ భూలోకానికి వచ్చి మన అందరి పాపములను పరిహరించారని పేర్కొన్నారు నెహ్రూ యువ కేంద్ర జిల్లా ఆఫీసర్ కిరణ్మయి మాట్లాడుతూ ఒకేషనల్ ట్రైనింగ్ కోర్సులు వల్ల యూత్ తమ జీవితాన్ని మెరుగుపరచుకోవచ్చని సూచించారు. మెడికల్ ల్యాబ్ టెక్నాలజీ కోర్సు పూర్తయిన విద్యార్థులకు ఈ సందర్భంగా సర్టిఫికెట్లను ప్రధానం చేశారు. కోల్పింగ్ సొసైటీ స్వయం సహాయక సంఘాల లబ్ధిదారులకు ఈ సందర్భంగా ఐ ఎం జి రుణాలను అందజేశారు కార్యక్రమంలో ఆంధ్ర క్రైస్తవ కళాశాల తెలుగు విభాగాధిపతి, వైస్ ప్రిన్సిపాల్ డాక్టర్ కలపాల జోసెఫ్, బ్యాంకు ఆడిటర్ రవిచంద్ర చింతల తదితరులు పాల్గొన్నారు.

# జాతీయస్థాయి బాక్సింగ్ పోటీలకు వెల్లలూరు విద్యార్థులు ఎంపిక



పొన్నూరు మేజర్ న్యూస్ : ఈ నెల 11 నుండి 13 వరకు జాతీయస్థాయి బాక్సింగ్ పోటీలకై విజయనగరంలో జరిగిన స్కూల్ గేమ్స్ పోటీలలో వెల్లలూరు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలకు చెందిన విద్యార్థినిలు ఎంపికైనట్లు పాఠశాల ప్రధానోపాధ్యాయులు కే రమేష్ తెలిపారు. విజయనగరంలో జరిగిన రాష్ట్రస్థాయి బాక్సింగ్ పోటీలలో వెల్లలూరు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలకు చెందిన విద్యార్థినిలు 44 కేజీల విభాగంలో పి మానసకు సిల్వర్ మెడల్, 46 కేజీల విభాగంలో పీ కీర్తి కు కాంస్య మెడల్, 57 కేజీల విభాగంలో కే జీవిత కు సిల్వర్ మెడల్, 70 కేజీల విభాగంలో పి శిరీషకు సిల్వర్ మెడల్ 70 కేజీల విభాగంలో వై.శ్రావణి కు బంగారు పతకం సాధించడంతోపాటు వై శ్రావణి జాతీయ స్థాయి పోటీలకు ఎంపికైనట్లు రమేష్ తెలిపారు. ఈ సందర్భంగా పాఠశాల ఆవరణలో రాష్ట్రస్థాయిలో బహుమతులు సాధించిన విద్యార్థులతో పాటు జాతీయ స్థాయికి ఎంపికైన శ్రావణి ను అభినందన సత్కార కార్యక్రమం శుక్రవారం జరిగింది. ఈ సందర్భంగా మండల విద్యాశాఖ అధికారి కె శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ వెల్లూరు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థులు అన్ని రంగాలలో సర్వతోన్ముఖాభివృద్ధి సాధిస్తున్నారని పేర్కొన్నారు. విద్యతోపాటు క్రీడలలో పాల్గొనడం ద్వారా విద్యార్థులు శారీరకంగా మానసికంగా సమతుల్యాన్ని సాధించుకోవచ్చు అన్నారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు కే రమేష్ సీనియర్ ఉపాధ్యాయులు ఎం ఎం ఖుద్దూస్, ఫిజికల్ డైరెక్టర్ దాసరి సరళ దేవి ఉపాధ్యాయిని ,ఉపాధ్యాయులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# అంగన్వాడీల సమ్మెకు తెదేపా మద్దతు



తాడికొండ మేజర్ న్యూస్: మండల కేంద్రమైన తాడికొండలో అంగన్ వాడి వర్కర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ వారి ఆధ్వర్యంలో జరుగుతున్న నిరవధిక సమ్మెకు తాడికొండ తెలుగుదేశం పార్టీ సంఘీభావం తెలియజేయడం జరిగింది ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ జగన్ రెడ్డి పాదయాత్ర చేస్తున్న సమయంలోఉచిత హామీ ఇచ్చి అంగన్వాడీలకు తీవ్ర అన్యాయం చేస్తున్నారని పేర్కొన్నారు వారి డిమాండ్లను ఆమోదించి వారికి తగు న్యాయం చేయవలసినదిగా కోరినారు ఈ కార్యక్రమంలో రాష్ట్ర వాణిజ్య విభాగం జనరల్ సెక్రటరీ బండ్ల కోటేశ్వరరావు ,రాష్ట్ర తెలుగుదేశం పార్టీ సాధికార సమితి కన్వీనర్ ధూళిపాళ్ల యేసు బాబు ,కాసంశెట్టి పున్నారావు ,తోకల గోపి ,ఆరుమళ్ళ పోలా, రబ్బాని, అనీషా, ధనికుల హరిబాబు ,నీరుకొండ పెద్దబ్బాయి ,కందుల రామారావు, జొన్నలగడ్డ సదా, పెద్ది తిరుపతిరావు ,చిన్న ,పెద్ది కోటేశ్వరరావు ,చింతల భాస్కరరావు ,ధనికుల నాగేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

# ఫిరంగిపురంలో నల్ల చీరలతో అంగన్వాడి వర్కర్స్ నిరసన



తాడికొండ మేజర్ న్యూస్: ప్రభుత్వం అంగన్వాడి వర్కర్ల సమస్యలు పరిష్కరించాలని ఫిరంగిపురంలోని మండల పరిషత్ కార్యాలయం వద్ద నిరసన కార్యక్రమం నాలుగో రోజుకు చేరింది. శుక్రవారం అంగన్వాడి లు నల్ల చీరలతో ఎమ్మార్వో ఆఫీస్ వద్ద నుండి అంబేద్కర్ విగ్రహం దాకా నిరసన ప్రదర్శన నిర్వహించి అంబేద్కర్ విగ్రహం కు అర్జీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడి, సిఐటియు పార్టీ మండల నాయకులు పాల్గొన్నారు.

## యువగళం బహిరంగ సభను విజయవంతం చేయండి - కోవెలమూడి రవీంద్ర



గుంటూరు జిల్లా నేటి దినపత్రిక సూర్య బ్యూరో : వైసీపీ పాలనకు కౌంట్‌డౌన్ ప్రారంభమైంది. 'బాబు ష్యూరిటీ– భవిష్యత్తుకు గ్యారెంటీ' పై ప్రజల్లో అనూహ్య స్పందన లభిస్తోంది. రానున్న ఎన్నికల్లో టీడీపీ 160 స్థానాల్లో విజయం సాధించడం ఖాయమ'ని గుంటూరు పశ్చిమ నియోజకవర్గ టిడిపి ఇంచార్జి కోవెలమూడి రవీంద్ర (నాని) పేర్కొన్నారు. శుక్రవారం గుంటూరు జిల్లా టిడిపి కార్యాలయంలో నియోజకవర్గ పార్టీ శ్రేణులతో విస్తృతస్థాయి సమావేశం నిర్వ హించారు. తొలుత పిడిఎఫ్ ఎమ్మెల్సీ షేక్ సాబ్జి రోడ్డు ప్రమాదంలో మృతి చెందటంతో ఆయన పవిత్ర ఆత్మకు శాంతి చేకూరాలని టీడీపీ నేతలు మౌనం పాటించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మరింత ఉత్సాహంతో పనిచేసి వైసీపీ వైఫల్యాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలని, 20న భోగాపురం మండలంలో నిర్వహించనున్న యువగళాన్ని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. 'వైసీపీ పాలనలో రాష్ట్రం సర్వనాశనమైంది. అన్ని వర్గాల ప్రజలు ఇబ్బందులు పడుతూనే ఉన్నారు. సీఎం జగన్ మోసపూరిత హామీలు ఇచ్చి.. 38 శాతం మాత్రమే అమలు చేశారు. దాడులు, దమనకాండలు, హత్య లు, అత్యాచారాలు, కూల్చివేతలు, కక్షసాధింపులతోనే వైసీపీ పాలన కొనసా గుతోందన్నారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ పరిసిలకులు సింహాద్రి కనకాచారి,కార్పొరేటర్లు, డివిజన్ పార్టీ అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు మరియు కమిటి సభ్యులు, రాష్ట్ర కమిటీ సభ్యులు,పార్లమెం to కమిటి సభ్యులు, నగర కమిటి సభ్యులు, నియోజకవర్గ పరిధిలోని అనుబంధ సంఘ అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు మరియు కమిటి సభ్యులు, క్లస్టర్ మరియు యూనిట్ ఇంచార్జులు హాజరయ్యారు.

## చండీ మహారుద్ర మహాయాగము



పెదకాకాని మేజర్ న్యూస్ : పెదకాకాని శ్రీ మల్లేశ్వరస్వామి వారి సన్నిధిలో విష్ణుభట్ల ఆంజనేయచయనులు, తెనాలి వారి పర్యవేక్షణలో బుధవారము నుండి శుక్రవారము వరకు జరుగు శ్రీ కోటి లలితానామ జప యజ్ఞ పూర్వక ఏకాథ కుండాత్మక(7) సప్తమ సహస్త్ర చండీ మహారుద్ర నవగ్రహ లక్ష్మీ గణపతి మహాయాగము ప్రారంభించారు. 50 మందికి పైగా ఋత్విక్కులచే ఉదయం గం.8.00ల నుండి గురువందనం, గోపూజ, యాగ సంకల్పము, విఘ్నేశ్వర పూజ, పుణ్యాహవాచనం, లక్ష్మీగణపతి హోమము, చండీపారాయణములు, అఖండ దీపారాధన మరియు జపములు సాయంత్రం గం.5.00 నుండి మంటపారాధానములు, కుండసంస్కారము, అగ్నిప్రతిష్ఠాపన, మూల మంత్ర హోమ ప్రారంభము, సహస్ర చండీసప్తశతి హోమములు తదితర వైదిక కార్యక్రమాలు నిర్వహించినారు. ఉదయం జరిగిన గురువందనం, గోపూజ, యాగ సంకల్పము పూజ కార్యక్రమములలో ఆలయ సహాయకమీషనరు యన్.శ్రీనివాసరెడ్డి, పాలకమండలి ఛైర్మన్ అమ్మిశెట్టి శివశంకరరావు, పాలక మండలి సభ్యులు తదితరులు పాల్గొన్నారు. ది.20.12.2023 బుధవారము మహామంగళ పూర్ణాహుతి, వసోద్ధార,యజ్ఞరక్షాధారణ, వేదాశీర్వచనం, ఋత్వి క్కులకు సన్మానము, మంగళహారతి, వందన సమర్పణ, విరామ సమర్పణ, విరామసమయములలో పండితులచే ధార్మిక ప్రసంగములతో యాగ కార్యక్రమములు పూర్తి అగునని విష్ణుభట్ల ఆంజనేయచయనులు తెలిపారు. ప్రతి రోజు ఉదయం గం. 8.00 మధ్యాహ్నం వరకు తిరిగి సాయంత్రం గం. 4.00ల నుండి చండీ పారాయణ, చండీహోమము, వనదుర్గా పారాయణ, వేదపారాయణ, లక్ష్మీగణపతి మహామంత్ర జపానుష్టానములు, శ్రీ రుద్ర పారా యణములు, లలితా సహస్ర నామపారాయణములు, సూర్యనమస్కారములు, అనేక ధార్మిక కార్యక్రమములు జరుగునని, కావున కార్యక్రమములో విశేష ముగా భక్తులు పాల్గొన్ని తీర్థ ప్రసాదములు స్వీకరించి జగన్మాతయొక్క అనుగ్ర హమునకు పాత్రులు కావలసినదిగా ఆలయ సహాయకమీషనరు యన్.శ్రీని వాసరెడ్డి, పాలకమండలి ఛైర్మన్ అమ్మిశెట్టి శివశంకరరావు భక్తులకు విజ్ఞప్తి చేసినారు.

## అంగన్వాడి టీచర్స్, వర్కర్ల నిరసన కార్యక్రమానికి మద్దతు తెలియజేసిన ధూళిపాళ్ల



పొన్నూరు మేజర్ న్యూస్ : అంగన్వాడి టీచర్ల వర్కర్ల పని భారానికి తగ్గ వేతనం చెల్లించడంలో వైసీపీ ప్రభుత్వం విఫలమైనదని మాజీ ఎమ్మెల్యే సంగం డైరీ చైర్మన్ ధూళిపాళ్ల నరేంద్ర కుమార్ పేర్కొన్నారు. గత నాలుగు రోజులుగా హక్కుల సాధన కోసం అంగన్వాడీలు చేపడుతున్న నిరాహార దీక్షకు మద్దతుగా ఆయన శుక్రవారం దీక్షా శిబిరా నికి వచ్చారు. ఈ సందర్భంగా ఆయన మాట్లా డుతూ ప్రశ్నిస్తే, వ్యతిరేకిస్తే అణిచివేయటం సరైన విధానం కాదని ఆయన పేర్కొన్నారు.ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర వ్యాప్తంగా అంగన్వాడి టీచర్స్ మరియు వర్కర్స్ 1,04,000 (లక్ష నాలుగు వేల మంది) విధులు నిర్వర్తిస్తున్నారని, ఎన్నికలకు ముందు జీతాలు పెంచుతానని మాట ఇచ్చి ఎన్నికల్లో గెలిచిన తర్వాత ఇంత వరకు వారి జీతాలు పెంచకపోగా న్యాయబద్ధంగా పని భారాన్ని తగ్గ వేతం చెల్లించాలని వారు కోరుతుంటే కనీసం వారితో చర్చించకుండా అణి చివేత ధోరణిలో వ్యవహరించడం బాధాకరమని ఆయన పేర్కొన్నారు. రాష్ట్రానికి, రాష్ట్ర ప్రజలకు పెద్దదిక్కుగా ఉండవలసిన ముఖ్యమంత్రి అణచివేత ధోరణిలో వ్యవహరించడం బాధాకర మన్నారు. ప్రభుత్వం చేస్తున్న ప్రజా వ్యతిరేక కార్యక్రమాలపై ప్రశ్నిస్తే విప క్షాల మీద, టీచర్ల మీద, వ్యతిరేకించిన ఎంప్లాయిస్ మీద అణచివేత ధోరణి తో వ్యవహరిస్తున్నారని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు .న్యాయపరమైన కోర్కెలు తీర్చమంటే అంగన్వాడి టీచర్ల మరియు వర్కర్స్ మీద వైఎస్ఆర్సిపి ప్రభుత్వం వ్యవహరి స్తున్న తీరు బాధాకరమని, ఇబ్బందులు తలెత్తినప్పు డు చర్చలకు పిలిపించి మాట్లాడి వాటిని పరిష్క రించవలసిన బాధ్యత ప్రభుత్వంపై ఉందని అలా చేయకుండా ప్రభుత్వమే అంగన్వాడి కేంద్రాలకు తాళాలు వేయించడం మహిళలు చేయవలసిన విధులకు సచివాలయ పురుష సిబ్బందిలను పంపటం ఆశ్చర్యానికి గురి చేసిందని ఆయన పేర్కొన్నారు. ప్రభుత్వం వెంటనే స్పందించి న్యాయపరమైన కోర్కెలను పరిష్కరిం చాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో పొన్నూరు పట్టణ మరియు మండల తెలుగుదేశం పార్టీ అధ్య క్షులు పఠాన్ అహ్మద్ ఖాన్ మరియు బండ్లమూడి బాబురావు, పొన్నూరు నియోజకవర్గం పోల్ మేనేజ్మెంట్ కోఆర్డినేటర్ మాదల వెంకటేశ్వరరావు, పొన్నూరు నియోజకవర్గ మైనార్టీ సెల్ అధ్యక్షులు పఠాన్ ఫిరోజ్ ఖాన్, మాజీ కౌన్సిలర్లు తానికొండ లక్ష్మీనారాయణ చౌదరి, పిన్నమనేని కోటేశ్వరరావు, శిలార్ బాషా, యరసాని శ్రీరామ్మూర్తి మరియు నాయకులు బాజీ సాహెబ్, కత్తుల రవి కిరణ్, బొప్పన బాపనయ్య, వేణు, అరె వర ప్రసాద్, జామపండు, సీతారామయ్య, లాడెన్, వీరయ్య తదితరులు పాల్గొన్నారు.

## ఓటుహక్కు ఒక ప్రాథమిక హక్కు!



గుంటూరు జిల్లా నేటి దినపత్రిక సూర్య బ్యూరో : ఓటుహక్కును ప్రాథమికహక్కుగా పరిగణిస్తూ సుప్రీంకోర్టు తాజాగా ఒక తీర్పులో పేర్కొన్న నేప థ్యంలో యాధాలాపంగా, యాంత్రికంగా ఓటుహ క్కును తొలగించడం చట్టవిరుద్ధం అవుతుందని , అలాంటి సందర్భాల్లో ఎలెక్టోరల్ రిజిస్ట్రేషన్ అధికారులే బాధ్యులు అవుతారని సిటిజన్స్ ఫర్ డెమోక్రసీ సంస్థ స్పష్టం చేసింది! ఓటర్ల హక్కుల పరిరక్షణకు రాష్ట్ర ఎన్నికల ప్రధానాధికారి తగు చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేసింది. ఆమేరకు సిటిజన్స్ ఫర్ డెమోక్రసీ సంస్థ ప్రధానకార్యదర్శి డా.నిమ్మగడ్డ రమేష్ కుమార్, సహాయకార్యదర్శి వి.లక్ష్మణ రెడ్డి, కార్యవర్గసభ్యులు, విజయవాడ పూర్వమేయర్ డా జంధ్యాల శంకర్ గురువారం ఒక ప్రకటన విడుదల చేశారు. సిటిజన్స్ ఫర్ డెమోక్రసీ సంస్థ తరపున తాము రాష్ట్ర ఎన్నికల ప్రధానాధికారి ముఖేష్ కుమార్ మీనాతో భేటీ అయ్యామని ఓటర్ల జాబితాల రూపకల్పన సంద ర్భంలో ఇప్పటికీ పలు పొరపాట్లు జరుగుతున్న విష యంపై తక్షణం దృష్టి సారించాలని కోరుతూ ఆయనకు ఒక వినతిపత్రాన్ని అందజేశామని వారా ప్రకటనలో తెలిపారు. రాష్ట్రంలో రాజకీయ ప్రత్య ర్థులను లక్ష్యంగా చేసుకుని గంపగుత్తగా ఫారం 7 దాఖలు అవుతున్నట్లుగా మీడియాలో వార్తలు వస్తున్నాయని, గంపగుత్తగా ఫారం 7 ను స్వీక రించరాదన్న ఎన్నికల కమిషన్ మార్గదర్శకాలకు, రాష్ట్ర ఎన్నికల ప్రధానాధికారి ఆదేశాలకు విరు ద్ధంగా పలుప్రాంతాల్లో ఎలెక్టోరల్ రిజిస్ట్రేషన్ అధి కారులు గంపగుత్తగా ఫారం 7 ను స్వీకరిస్తు న్నారని, తగు ప్రక్రియను పాటించకుండానే, సందేహాస్పదమైన స్వల్పకారణాలతో ఇప్పటికే నమోదైన ఓటర్లపేర్లను నిబంధనలకు విరుద్ధంగా జాబితాలను తొలగిస్తున్న ఉదంతాలు పెద్దఎత్తున జరుగుతున్న విషయాన్ని ఎన్నికల ప్రధానాధికారి దృష్టికి తీసుకు వెళ్ళామని వారా ప్రకటనలో వివరిం చారు. కొందరు ఎలక్టోరల్ అధికారుల తప్పుడు చర్యలను సరిదిద్దనిపక్షంలో రాష్ట్రంలో నిజమైన ఓటర్లు తమ ఓటుహక్కును వినియోగించుకునే అవకాశం లేకుండా పోతుందని, పర్యవసానంగా ఎన్నికలు స్వేచ్ఛగా, నిష్పాక్షికంగా జరుగుతాయన్న నమ్మకం దెబ్బ తింటుందని, తద్వారా మన ప్రజా స్వామ్య వ్యవస్థకు, ప్రజాస్వామ్య సంప్రదాయాలకు, పద్ధతులకు మచ్చ ఏర్పడుతుందని వారా ప్రకట నలో హెచ్చరించారు. కొందరు ఎలక్టోరల్ అధికా రులు తగినంత పరిశీలన చేయకుండానే బూత్ ఏజంట్లు, రాజకీయపార్టీల కార్యకర్తలు ఇచ్చే దరఖా స్తుల ఆధారంగా నివాసం ఉండటం లేదంటూ ఓటర్లకు నోటీసులు జారీచేయడం ఎంత మాత్ర మూ ఆమోదయోగ్యం కాదని రాష్ట్ర ఎన్నికల ప్రధా నాధికారికి తాము తెలిపామని వారా ప్రకటనలో వెల్లడించారు. రిజిస్టర్డ్ ఓటర్లు తమ నివాస ప్రాం తాల్లో ఇప్పటికే ఓటు వేస్తున్నారని, వారికి ఓటరు గుర్తింపు కార్డుతోపాటు, ఎన్నికల కమిషన్ ఆమో దించిన వివిధ నివాస గుర్తింపు ఆధారాలు కూడా ఉన్నాయని, అయినా నివాసం ఉండటం లేదంటూ ఓటును తొలగించడం అన్యాయమని సిటిజన్స్ ఫర్ డెమోక్రసీ ప్రతినిధులు ఆ ప్రకటనలో పేర్కొన్నారు. సుప్రీంకోర్టు ఇటీవల ఇచ్చిన ఒక చారిత్రాత్మక తీర్పులో ఓటుహక్కును ప్రాథమిక హక్కుగా పేర్కొన్న నేపథ్యంలో రిజిష్టర్ అయిన ఓటరును జాబితా నుంచి తొలగించడం అంత సులభం కా దని, ఒక్కసారి పౌరునికి ఓటును ప్రాథమిక హక్కుగా ఇచ్చిన తర్వాత రాజ్యాంగ సూత్రాల ప్రకారం సదరుహక్కు ఓటరుకు ఒక ఉన్నతమైన, రక్షిత హోదాను కల్పిస్తుందని , ప్రాథమిక హక్కు గా ఇచ్చిన హక్కును నిబం ధనల ప్రకారం , కఠిన మైన ప్రక్రియ ద్వారా తప్ప సులభంగా తొలగిం చడం కుదరదని, తాజాతీర్పు ఓటుహక్కుకు ఇచ్చిన అత్యున్నత ప్రాధాన్యాన్ని దృష్టిలో ఉంచుకుని ఎలక్టోరల్ రిజిస్ట్రేషన్ అధికారులు వ్యవహరించాల ని వారా ప్రకటనలో పేర్కొన్నారు. అనూప్ బరన్ వాల్ వెర్సెస్ యూనియన్ ఆఫ్ ఇండియా కేసుకు సంబంధించి సుప్రీంకోర్టు ఇచ్చిన తీర్పును తమ వినతిపత్రంలో వారు ప్రస్తావించారు. పౌరుడు ప్రజావ్యవహారాలలో ఒక ఓటరుగా పాలుపంచుకో వడం అనేది రాజ్యాంగ మౌలిక లక్షణమైన ప్రజా స్వామ్య ప్రభుత్వ ఏర్పాటుకు కీలకమని సుప్రీం కోర్టు తీర్పు పేర్కొన్న సంగతిని వారు ప్రస్తావిం చారు. పౌరులు తమ ఎంపికను ఓటుహక్కు ద్వారా వ్యక్తం చేస్తారని , రాజ్యాం గంలోని ఆర్టికల్ 19 ,1 ఏ , బి , సెక్షన్ల ప్రకా రం పౌరులకు లభించిన భావప్రకటనా స్వేచ్ఛలో ఓటుహక్కు కూడా ఒకభాగమని సుప్రీం కోర్టు పరిగణించిందని సిటిజన్స్ ఫర్ డెమోక్రసీ ప్రతిని ధులు ఆ ప్రకటనలో వివరించారు. సుప్రీంకోర్టు తాజాతీర్పు నేపథ్యంలో సందేహానికి అతీతంగా ధృవీకరించు కాకుండా ,అనాలోచి తంగా, సిటిజ న్స్ ఫర్ డెమోక్రసీ ప్రతినిధులు తమ ప్రకట నలో స్పష్టం చేశారు. ఓటర్లకు ఓటు చేయడానికి గల ప్రాథమిక హక్కును పరిరక్షించడానికి పౌరులకు సిటిజన్స్ ఫర్ డెమోక్రసీ సంస్థ తరపున తాము అండగా ఉంటా మని వారా ప్రకటనలో తెలిపారు.

## కీలక నిర్ణయాలు తీసుకున్న ఏపీ క్యాబినెట్

గుంటూరు జిల్లా నేటి దినపత్రిక సూర్య బ్యూరో : జనవరి నుంచి వైయస్ఆర్ సామాజిక పెన్షన్లు రూ.2,750 నుంచి రూ.3 వేలకు పెంచుతూ కేబినెట్ నిర్ణయం తీసుకుంది. శుక్రవారం ముఖ్యమంత్రి జగన్ మోహన్ రెడ్డి అధ్యక్షతన జరిగిన కేబినెట్ సమావేశంలో కీలక నిర్ణయాలు తీసుకున్నారు. పలు కీలక అంశాలపై చర్చించారు. మొత్తం 45 అంశాలపై కేబినెట్ చర్చించింది. ఆరోగ్యశ్రీలో చికిత్స పరిమితి రూ.25 లక్షలకు పెంచుతూ కేబినెట్ ఆమోదం తెలిపింది. మిచౌంగ్ తుఫాన్ నష్ట పరిహారం అందించేందుకు మంత్రివర్గం ఆమోదం తెలిపింది. వైయస్ఆర్ ఆసరా, వైయస్ఆర్ గా చేయూత పథకాల అమలుకు ఆమోదం లభించింది. కుల, ఆదాయ ధ్రువీకరణ పత్రాల మంజూ రులో సంస్కరణలకు ఆమోదం తెలిపింది మంత్రిమండలి. విశాఖలో లైట్ మెట్రో రైల్ ప్రాజెక్టు డీపీఆర్‌కు కేబినెట్ గ్రీన్‌సిగ్నల్ ఇచ్చింది. జగనన్న ఆరోగ్య సురక్ష రెండో విడత కూడా ప్రారంభం కానున్నట్లు మంత్రివర్గం వెల్లడించింది. కేబినెట్ భేటీలో తీసుకున్న కీలక నిర్ణయాలను మంత్రి చెల్లుబోయిన వేణుగోపాలకృష్ణ మీడియాకు వెల్లడించారు. ఆరోగ్య శ్రీ పరిమితిని రూ. 25 లక్షలకు పెంచుతూ కెబినెట్ నిర్ణయం తీసుకుందని ఈ నిర్ణయంతో 90 శాతం కుటుంబాలకు ఆరోగ్య శ్రీ సేవలు అందుతాయని మంత్రి చెల్లుబోయిన అన్నారు. ఈ కార్యక్రమంలో భాగంగా నెల 18 నుంచి ఆరోగ్య శ్రీ కొత్త కార్డు లు పంపిణీ రాష్ట్ర వ్యాప్తంగా మొదలవుతుందని అన్నారు. వైఎస్సార్ ఆరోగ్య శ్రీపై విస్తృతంగా అవగాహన కల్పించాలని సీఎం జగన్ మంత్రులు, ఎమ్మె ల్యేలు అవగాహన కార్యక్రమాలలో పాల్గొనాలని ఆదేశించారని మంత్రి తెలిపారు. ఆరోగ్య శ్రీ కింద చికిత్స పొందే వారికి రవాణ ఖర్చుల కింద రూ. 300 ఇవ్వాలని కేబినెట్ నిర్ణయించిందని పేర్కొన్నారు.

# అంగన్వాడీల సమస్యలను పరిష్కరించాలి - జనసేన, టిడిపి డిమాండ్



గుంటూరు రూరల్, మేజర్ న్యూస్ : రాష్ట్రం లోని అంగన్వాడీ టీచర్లు మరియు వర్కర్స్ పరిస్థితి చాలా దైయనీయంగా వుందని జనసేన పార్టీ గుంటూరు జిల్లా ప్రత్తిపాడు నియోజకవర్గం సమన్వయకర్త కోర్రపాటి నాగేశ్వరరావు అన్నారు. ఈరోజు గుంటూరు జిల్లా వట్టిచెరుకూరు మండల ఆఫిస్ వద్ద జనసేన, తెలుగుదేశం పార్టీల ఆధ్వ ర్యంలో నిరసన కార్యక్రమం జరిగినది .పాదయాత్ర చేసి ముద్దులు పెట్టిన ఈ ముఖ్యమంత్రి జగన్ ప్రజలు అసహ్యించుకునే విధంగా పరిపాలన సాగిస్తున్న విధానం అందరి కీ తెలిసిందేనని అన్నారు. రానున్న రోజుల్లో మన జనసేన, తెలుగుదేశం సంకీర్ణ ప్రభుత్వం వస్తూందని అప్పుడు మీ ఇబ్బందులను పరిష్కారం చేయగ లరని చెప్పినారు. గుంటూరు జిల్లా జనసేన పార్టి ప్రధాన కార్యదర్శి ఉప్పు వెంకటరత్తయ్య మాట్లాడుతూ అంగన్వా డీ టీచర్లు తమ సొంత డబ్బులతో ముందుగా పెట్టుబడి పెట్టి పిల్లలకు, బాలింతలకు, గర్భిణీలకు ఆహారాన్ని అందిస్తున్నారు. వారికి వేతనం సక్రమంగా రాక, అద్దె భవనాల్లో వుంటూ టైం కి అద్దె చెల్లించలేక చాలిచాలని జీతంతోటి ఇంటా, బయట పలు ఇబ్బందులు ఎదుర్కొంటున్నా రని ఆవేదన వ్యక్తం చేశారు. వట్టిచెరుకూరు తెలు గుదేశం పార్టి అధ్యక్షుడు మన్నవ పూర్ణ చంద్రరావు మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాలతో అంగ న్వాడీ సెంటర్ల పర్యవేక్షణ పేరుతో పుడ్ కమీషన్ ఛైర్మన్, తదితరులు విజిట్స్ పేరుతో అంగన్వాడీల ను వేధింపులకు గురి చేయుచున్నారని ఆయన అన్నారు. వింజనంపాడు తెలుగుదేశం మండలం పరిషత్ సభ్యురాలు ఉప్పుటూరి సుజాత మాట్లాడు తూ అంగన్వాడీ టీచర్లు, వర్కర్స్ డిమాండ్లను ప్రభుత్వం వీలైనంత త్వరగా పరిష్కారించి వారిని రోడ్లపై పడకుండా ఆదుకోవాల్సిన భాధ్యత ప్రభుత్వానిదే అన్నారు. ఈకార్యక్రమంలో జనసేన పార్టి వట్టిచెరుకూరు మండల అధ్యక్షులు పత్తి భావన్నారాయణ, మండల నాయకులు అల్లం దశరధరామయ్య, గంగిశెట్టి వెంకట్, అంగన్వాడీ మండల నాయకురాలు పద్మ, ప్రేమలత, రత్ననాగమణి, తెలుగుదేశం, జనసేన పార్టీ మం డల, గ్రామ స్థాయి నేతలు, వీరమహిళలు, అంగ న్వాడీ టీచర్లు వర్కర్స్ యూనియన్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# కోల్పింగ్ సెంటర్ ఆధ్వర్యంలో సెమీ క్రిస్మస్ వేడుకలు



గుంటూరు మేజర్ న్యూస్ : గుంటూరు వసంతరాయపురంలోని కోల్పింగ్ సెంటర్లో శు క్రవారం సెమీ క్రిస్మస్ వేడుకలు ఘనంగా జరిగా యి. గుంటూరు పీఠాధిపతులు మోస్ట్ రేవరెండు డాక్టర్ చిన్న బత్తిని భాగ్యయ్య, కోల్పింగ్ సెంటర్ డైరెక్టర్ చింతపల్లి అబ్రహం, నెహ్రూయోకేంద్రం కోఆర్డినేటర్ కిరణ్ మై లు పాల్గొన్నారు. ఈ సందర్భంగా గుంటూరు బిషప్ భాగ్యయ్య మాట్లాడుతూ క్రీస్తు భగవానుడు ఈ భూలోకంలో ఒక కన్య ద్వారా జన్మించి మానవాళికి రక్షణను చేకూర్చారు. మానవాళి కోసం ఈ భూలోకానికి వచ్చి మన అందరి పాపములను పరిహరించారని పేర్కొ న్నారు నెహ్రూ యువ కేంద్ర జిల్లా ఆఫీసర్ కిరణ్మయి మాట్లాడుతూ ఒకేషనల్ ట్రైనింగ్ కోర్సులు వల్ల యూత్ తమ జీవితాన్ని మెరుగుప రచుకోవచ్చని సూచించారు. మెడికల్ ల్యాబ్ టెక్నాలజీ కోర్సు పూర్తయిన విద్యార్థులకు ఈ సందర్భం గా సర్టిఫికెట్లను ప్రధానం చేశారు. కోల్పింగ్ సొసైటీ స్వయం సహాయక సంఘాల లబ్ధిదారులకు ఈ సందర్భంగా ఐ ఎం జి రుణాలను అందజేశారు కార్యక్రమంలో ఆంధ్ర క్రైస్తవ కళాశాల తెలుగు విభాగాధిపతి, వైస్ ప్రిన్సి పాల్ డాక్టర్ కలపాల జోసెఫ్, బ్యాంకు ఆడిటర్ రవిచంద్ర చింతల తదితరులు పాల్గొన్నారు. గుంటూరు వసంతరాయ పురంలోని కోల్పింగ్ సెంటర్లో శుక్రవారం సెమీ క్రిస్మస్ వేడుకలు ఘనంగా జరిగాయి. గుంటూరు పీఠాధిపతులు మోస్ట్ రేవరెండు డాక్టర్ చిన్న బత్తిని భాగ్యయ్య, కోల్పింగ్ సెంటర్ డైరెక్టర్ చింతపల్లి అబ్రహం, నెహ్రూయోకేంద్రం కోఆర్డినేటర్ కిరణ్ మై లు పాల్గొన్నారు. ఈ సందర్భంగా గుంటూరు బిషప్ భాగ్యయ్య మాట్లాడుతూ క్రీస్తు భగవానుడు ఈ భూలోకంలో ఒక కన్య ద్వారా జన్మించి మానవాళికి రక్షణను చేకూర్చారు. మానవాళి కోసం ఈ భూలోకానికి వచ్చి మన అందరి పాపములను పరిహరించారని పేర్కొన్నారు నెహ్రూ యువ కేంద్ర జిల్లా ఆఫీసర్ కిరణ్మయి మాట్లాడుతూ ఒకేషనల్ ట్రైనింగ్ కోర్సులు వల్ల యూత్ తమ జీవితాన్ని మెరుగుపరచుకోవచ్చని సూచించారు. మెడికల్ ల్యాబ్ టెక్నాలజీ కోర్సు పూర్తయిన విద్యార్థులకు ఈ సందర్భంగా సర్టిఫికెట్లను ప్రధానం చేశారు. కోల్పింగ్ సొసైటీ స్వయం సహాయక సంఘాల లబ్ధిదారులకు ఈ సందర్భంగా ఐ ఎం జి రుణాలను అందజేశారు కార్యక్రమంలో ఆంధ్ర క్రైస్తవ కళాశాల తెలుగు విభాగాధిపతి, వైస్ ప్రిన్సి పాల్ డాక్టర్ కలపాల జోసెఫ్, బ్యాంకు ఆడిటర్ రవిచంద్ర చింతల తదితరులు పాల్గొన్నారు.

# శివాలయం సిబ్బందిపై దాడి ఇద్దరికి తీవ్ర గాయాలు ఒకరి పరిస్థితి విషమం

పెదకాకాని మేజర్ న్యూస్ : శ్రీ భ్రమరాంభ సమేత మల్లేశ్వరస్వామి దేవస్థానం లో ఆలయ సిబ్బంది పై విజయవాడ సింగ్ నగర్ కు చెందిన కొంతమంది యువకులు మూకుమ్మడిగా దాడి చేయడంతో ఆలయ సిబ్బందికి తీవ్ర గాయాలయ్యాయి శు క్రవారం శివాలయం వద్ద చోటు చేసుకున్న ఈ సంఘటనతో గ్రామంలో కలకలం రేగింది సేకరించిన వివరాల ప్రకారం విజయవాడ సింగ్ నగర్ కు చెందిన కొంతమంది శుక్రవారం ఆలయంలో అన్నప్రాసన కార్యక్రమానికి హాజం య్యారు ఇటీవల కార్తీక మాసం సందర్భంగా ఏర్పాట్లను పరిశీలించడానికి వచ్చిన రాజ్యసభ సభ్యులు అయోధ్యరామిరెడ్డి ఆలయ ప్రాంగణంలో వాహన రాకపోకలను నిలిపివేయాలని ఆలయా నికి వచ్చే వాహనాలను ఆలయం వెలుపల పార్కిం గ్ ఏర్పాటు చేయాలని ఆలయ అధికారులకు సూచించారు ఈ నేపథ్యంలో ఆలయ ప్రాంగణంలో వాహనాల రాకపోకలను నిషేధించి ఆలయానికి



ఉత్తరం వైపు తూర్పు వైపు ఉన్న ప్రధాన గేట్లను మూసివేయించారు దీంతో ఆలయ అధికారులు ఆలయానికి తూర్పు వైపు ఉన్న ప్రధాన గేటు వద్ద ఆలయ సిబ్బందిని కాపలాగా ఉంచి కేవలం వాహన పూజలకు వచ్చే వాహనాలను మాత్రమే ఆలయ ప్రాంగణంలోనికి అనుమతిస్తున్నారు శు క్రవారం అన్నప్రాసన నిమిత్తం ఆలయానికి వచ్చిన విజయవాడ సింగ్ నగర్ యువకులు గేటు దగ్గర వాచ్మెన్ గా ఉన్న ఆలయ సిబ్బంది ఇళ్ల రాంబా బుతో ఘర్షణకు దిగారు అధికారుల ఆదేశాల మేరకే వాహనాలను అనుమతిస్తున్నామని రాంబా బు ఎంత చెప్పినా వినకుండా దాడికి తెగబడ్డారు పదిమంది యువకులు రాంబాబు పై ముఖముడిగా దాడి చేయడంతో రాంబాబు తలకు తీవ్ర గాయం అయింది ఇది గమనించిన అక్కడి ఆలయ సిబ్బంది వారించబోగా వారిని కూడా విజయవాడ సింగ్ నగర్ యువకులు చితకబాదారు అక్కడే ఉన్న సహాయ కమిషనర్ శ్రీనివాసరెడ్డి వెంటనే పోలీసులకు సమాచారం ఇవ్వగా సంఘటనా స్థలానికి చేరుకున్న పోలీసులు దాడిది పాల్పడిన యువకులను అదుపులోకి తీసుకొని స్టేషన్కు తరలించారు విధుల్లో ఉన్న ఆలయ సిబ్బందిపై దాడి చేసి గాయపరిచిన వారిపై సహాయ కమిషనర్ పోలీసులకు లిఖితపూర్వకంగా ఫిర్యాదు చేశారు ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు సీఐ బండారు సురేష్ బాబు తెలిపారు.

# అంగన్వాడీలతో ప్రభుత్వం చర్చలు విఫలం.. సమ్మె కొనసాగించాలని నిర్ణయం

గుంటూరు జిల్లా నేటి దినపత్రిక సూర్య బ్యూరో : డిమాండ్ల సాధన కోసం గత కొన్ని రోజులుగా సమ్మె చేస్తున్న అంగన్వాడీలతో రాష్ట్ర ప్రభుత్వం జరిపిన చర్చలు విఫలమయ్యాయి. దీంతో సమ్మె కొనసాగించాలని అంగన్వాడీ కార్యకర్తలు నిర్ణయించారు. వేతనాలు పెంచాలని, గ్రాట్యుటీ అమలు చేయాలని తదితర 11 డిమాండ్లతో అంగన్వాడీ కార్యకర్తలు నాలుగు రోజులుగా సమ్మె చేస్తున్నారు. సమ్మె విరమించాలని కోరుతూ వారితో ప్రభుత్వం పలు దఫాలుగా చర్చలు జరిపింది. మంత్రులు బొత్స సత్యనారాయణ, అధికారుల కమిటీ శుక్రవారం సాయంత్రం మరోమారు చర్చలు జరిపినా ఎలాంటి పురోగతి కనిపించలేదు. వేతనాలు పెంచేది లేదని ప్రభుత్వం తేల్చి చెప్పింది. చర్చల తర్వాత మంత్రి బొత్స సత్యనారాయణ మీడియాతో మాట్లాడుతూ.. అంగన్వాడీలు సమ్మె విరమిస్తారని ఆశిస్తున్నట్లు చెప్పారు. మొత్తం 11 డిమాండ్లపై చర్చ జరిగిందని, కొన్ని డిమాండ్లను అంగీకరించామని తెలిపారు. ఇంకొన్ని డిమాండ్లను సీఎం దృష్టికి తీసుకెళ్లి పరిష్కారం అయ్యేలా చూస్తామన్నారు. అంగన్వాడీ కేంద్రాలను స్వాధీనం చేసుకోమని ప్రభుత్వం ఆదేశాలు ఇవ్వలేదని మంత్రి పేర్కొన్నారు.

# వైసీపీ ప్రభుత్వంలో ముస్లింలపై ధమనకాండ : షరీఫ్, నసీర్ మెహమ్మద్



గుంటూరు, మేజర్ న్యూస్: గుంటూరు తూర్పు నియోజకవర్గంలోని లాలపేట ప్రాంతానికి చెందిన నౌషాద్ వద్ద బాపట్ల ఎంపీ నందిగామ సురేష్ అనుచ రుడు సన్నీ మూడు సంవత్సరాల క్రితం ఇసుక రీచ్ ఇప్పిస్తానని చెప్పి 25 లక్షల రూపాయల డబ్బు తీసుకొని మోసం చేయడంతో పోలీసులును ఆశ్రయించిన వారి నుండి కూడా సరైన స్పందన రాకపోవడంతో ఆత్మహ త్యకు ప్రయత్నించడం జరిగింది, చికిత్స నిమిత్తం లలిత హాస్పిటల్ లో ఉన్న బాధ్యుడిని పరామర్శించి వారి కుటుంబానికి అండగా ఉండి పోరాటం చేస్తామని తెలిపిన గుంటూరు తూర్పు నియోజకవర్గం ఇంచార్జ్ మొహమ్మద్ నసీర్, మాజీ మండల పరిషత్ చైర్మన్ %వీణ% షరీఫ్, టీడీపీ మైనారిటీ నాయకులు. ఈ సందర్భంగా నసీర్ మాట్లాడుతూ రాష్ట్రంలో వైసిపి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన నుండి మైనార్టీలపై దాడులు జరుగుతున్నాయని కక్ష సాధింపు చర్యలుకు వైసీపీ నాయకులు పాల్పడ్డున్నారని నంద్యాలలో అబ్దుల్ సలాం కుటుంబం మొత్తం ఆత్మహత్య చేసుకోవటం, కర్నూల్ లో మిస్బా అనే విద్యార్థిని ఆత్మహత్య చేసుకోవడం వంటి పరిస్థితులు అనంతపురంలో సోషల్ మీడియా వేదికగా యువతకు ఉద్యోగ అవకాశాలు లేవని రాష్ట్రాన్ని విడిచిపె ట్టి వెళ్ళిపోతున్నారని చెప్పి మాట్లాడినందుకు మైనార్టీ వ్యక్తిని పోలీస్ స్టేషన్కు పిలిచి చిత్రహింసలుకు గురిచేశారు. అదేవిధంగా గుంటూరు తూర్పు నియోజ కవర్గంలో నౌషాద్ వద్ద డబ్బు తీసుకొని మోసం చేసి తిరిగి తనపైనే పరువు నష్టం కేసు పెట్టి ఇబ్బందులకు గురి చేసిన పరిస్థితులు. అధికార బలాన్ని ఉపయోగించి కేసులు బనాయించడంతో ఆత్మహత్య చేసుకునే పరిస్థితిలు ఏర్పడ్డాయని వైసిపి మంత్రులు ఎమ్మెల్యేల ఎంపీల అనుచరులు కూడా దోచుకోవడం దాచుకోవడమే లక్ష్యంగా పెట్టుకున్నారని రాష్ట్రంలో వైసీపీ ప్రభుత్వం హయాంలో మైనార్టీల పై జరుగుతున్న దాడులకు కచ్చితంగా లెక్కలు తేలుస్తామని, తెలుగుదేశం పార్టీ మైనార్టీలకు అండగా ఉంటుందని ఎవ్వరికి ఎటువంటి ఇబ్బంది వచ్చినా టిడిపి మైనార్టీ విభాగం వారికి అం డగా నిలుస్తుందని తెలియజేశారు. షరీఫ్ మాట్లాడుతూ, రాష్ట్రంలో వైసిపి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత మైనార్టీలపై దాడులు అధికంగా జరుగుతున్నాయని చిత్రహింసలకు గురి చేస్తున్నారని, ఈరోజు నౌషాద్ ఆత్మహత్య చేసుకునే విధంగా వైసిపి నాయకులు ఇబ్బందులకు గురి చేస్తే పోలీసులు కూడా పట్టించుకున్న పరిస్థితులు లేదని దీనిపై ఉన్నతాధికారులను కలిసి న్యాయ పోరాటం చేస్తామని తెలియచేసారు.

# వైభవోపేతంగా శ్రీ లక్ష్మీనారసింహ స్వామి కళ్యాణం



గుంటూరు, మేజర్ న్యూస్ : గోరంట్లలోని పద్మావతి ఆండాళ్ సమేత శ్రీ వేంకటేశ్వర స్వామి వారి ఆలయంలో దశావతార కల్యాణోత్సవాలలో భాగం గా శుక్రవారం శ్రీ లక్ష్మీనా రసింహ స్వామి వారి కళ్యా ణం అంగరంగ వైభవంగా జరిగింది. ఈ కార్యక్రమానికి వేద సీడ్స్ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ తులసి ధర్మ చరణ్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. గోరంట్ల మాజీ సర్పంచ్ యర్రంశెట్టి వేణుగోపాల్ తో కలిసి ధర్మ చరణ్ సుదర్శన హెూమం లో పాల్గొని, జ్యోతి ప్రజ్వలన చేసి కళ్యాణాన్ని ప్రారంభించారు. వేద పండితుల చే ఆశీర్వచనం తీసుకుని, భక్తులకు ఏర్పాటు చేసినటువంటి అన్నదాన కార్యక్రమాన్ని ప్రారంభించారు ధర్మచరణ్. ఈ కార్యక్రమంలో కంచర్ల ఆంజనేయులు, గజవల్ల వెంకట అప్పారావు, ఆతుకూరి వెంకటేశ్వర్లు , కంచర్ల శంకర్రావు, జవ్వాజి వెంకట సుబ్బారావు, గజవల్లి శివన్నారాయణ ,గుండా వెంకట జగన్ మోహన్ రావు ,పూసల శివయ్య, జల్లేపల్లి ముసలయ్య, పాబోలు పూర్ణచంద్రరావు, ఎర్రంశెట్టి రమేష్, దేవరశెట్టి సురేష్ ఓబులశెట్టి వెంకటనారాయణ, కందూరు వెంకటరెడ్డి, ఆళ్ల శివారెడ్డి, గోరంట్ల గ్రామస్తులు, భక్తులు పాల్గొన్నారు.

# అమరజీవి త్యాగం మరువలేనిది - కోవెలమూడి రవీంద్ర



గుంటూరు, మేజర్ న్యూస్ : గుంటూరు పశ్చిమ నియోజకవర్గ టీడీపీ ఇంచార్జి కోవెలమూడి రవీంద్ర (నానీ) గారి ఆధ్వర్యంలో గుంటూరు రమేష్ హాస్పిటల్ సిగ్నల్స్ వద్ద ఉన్న అమరజీవి పొట్టి శ్రీరాములు గారి 72వ వర్ధంతి కార్యక్రమం నిర్వహించటం జరిగినది. ఈ సందర్భముగా పొట్టి శ్రీరాములు విగ్రహానికి పూలమాలలు వేసి నివాళ్లర్పించారు. ఈ సందర్భముగా కోవెలమూడి రవీంద్ర (నాని) గారు మాట్లాడుతూ....ఆంధ్ర రాష్ట్ర సాధన కొరకు ఆమరణ నిరాహార దీక్ష చేసి, ప్రాణాలర్పించి, అమరజీవియైన మహాపురుషుడు, పొట్టి శ్రీరాములు, ఆంధ్రులకు చిరస్మరణీయుడు. ఆంధ్రుల చిరకాల స్వప్నమైన ప్రత్యేక రాష్ట్రాన్ని సాధించేందుకు ప్రాణత్యాగానికి పూనుకుని, అమరజీవి అయ్యాడు. మద్రాసు రాజధానిగా వుండే ప్రత్యేక ఆంధ్ర రాష్ట్ర సాధన కొరకు మద్రాసులో 1952 అక్టోబర్ 19న బులుసు సాంబమూర్తి ఇంట్లో నిరాహారదీక్ష ప్రారంభించాడు. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర విభజన కోరకు పోట్టిశ్రీరాములు గారు సుమారుగా 53 రోజులు కనీసం పచ్చి మంచినీరు కూడా ముట్టుకోకుండా ప్రత్యేక బాషా సంయుక్త రాష్ట్రం కోసం ఆమరణ నిరాహారదీక్ష చేపట్టారు. ఉమ్మడి మద్రాసు రాష్ట్రం నుండి తెలుగు ప్రజలకు స్వేచ్ఛ సమానత్వం సౌభ్రాతృత్వం కొరకు పొట్టి శ్రీరాములు గారు చేసిన కృషి అనిర్వచనీయము. ప్రస్తుతం ఆంధ్రప్రదేశ్ మూడు రాజధానులు వద్దు ఒకటే రాజధాని ముద్దు . ఇదే ఆయనకి ఘననివాళులర్పిస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో ఈరెంటి వర ప్రసాద్, కొనకళ్ల సత్యం,వెలివేటి కృష్ణ,తల్లమ్ శేఖర్ , కన్నా, బద్రీనాథ్,దొంతు మహేష్, అర్వపల్లి శ్రీనివాస్, కొత్తూరి వెంకట్,పేరం అనిత, గుడిపాటి రమేష్, ప్రమీల, మీనాక్షి,సుబ్రహ్మణ్యం తదితరులు పాల్గొన్నారు.

## వైకాపా నావకు చిల్లు పడింది..బయటపడే పరిస్థితి లేదు



గుంటూరు జిల్లా నేటి దినపత్రిక సూర్య బ్యూరో : "వైకాపా నావకు చిల్లు పడింది.. బయటపడే పరిస్థితి లేదు. దూకి పారిపోతే ప్రాణాలు కాపాడుకుంటారు.. లేకపోతే కొట్టుకుపోతారు. ఇప్పటికే ఆ పార్టీలో ప్రకంపనలు మొదలయ్యాయి" అని తెదేపా అధినేత చంద్రబాబు వ్యాఖ్యానించారు. వైకాపా ఎమ్మెల్యేలు మేకపాటి చంద్రశేఖర్‌రెడ్డి, తాడికొండ ఎమ్మెల్యే ఉండవల్లి శ్రీదేవి తదితరులు తెదేపాలో చేరిన సందర్భంగా మంగళగిరిలోని పార్టీ కేంద్ర కార్యాలయంలో ఏర్పాటు చేసిన సమావేశంలో చంద్రబాబు మాట్లాడారు. "రాష్ట్రంలో ప్రమాద ఘంటికలు మోగుతున్నాయి. జనవరి, ఫిబ్రవరిలో సైకిల్ స్పీడ్ మరింత పెరుగుతుంది.. ఫ్యాన్ తిరగడం ఆగిపోతుంది. వారితో విభేదించారనే నెపంతో ఎంపీ రఘురామకృష్ణరాజును పోలీసు కస్టడీలో టార్చర్ చేశారు. ఇదేనా ప్రజాస్వామ్యం? జగన్ అన్ని సంప్రదాయాలను సర్వనాశనం చేశారు. అధికారంలోకి వచ్చాక జగన్ ఎప్పుడైనా ప్రజలతో మాట్లాడారా? రాష్ట్రంలో అరాచక సైన్యాన్ని వదిలిపెట్టారు. ఎన్నికలకు ముందు ముద్దులు.. ఇప్పుడేమో పిడిగుద్దులు. జగన్ ఒక అపరిచితుడు.. చెప్పింది ఒక్కటీ చేయరు. తల్లికి, చెల్లికి కూడా జగన్ అపాయింట్‌మెంట్ ఇవ్వరు. వైకాపాలో 11 మంది ఇన్‌ఛార్జిలను మార్చారు. 151 మందిని మార్చినా రాష్ట్రంలో వైకాపా గెలిచే పరిస్థితి లేదు.మాట్లాడే స్వేచ్ఛ లేనప్పుడు ఇదేం ప్రజాస్వామ్యం.. రాష్ట్రంలో నియంతపాలన కొనసాగుతోంది. ఎవరూ ధైర్యంగా మాట్లాడే పరిస్థితి లేదు. రాష్ట్రంలో మాట్లాడే స్వేచ్ఛ లేనప్పుడు ఇదేం ప్రజాస్వామ్యం. వెనుకబడిన వర్గాలను బలపరిస్తేనే సామాజిక న్యాయం. కేంద్రం మెడలు వంచి ప్రత్యేక హోదా తెస్తామన్నారు. కేంద్రం మెడలు వంచలేదు కానీ.. కేంద్రం వద్ద మెడలు దించారు. తెదేపా హయాంలో పోలవరం పనులు 72శాతం పూర్తయ్యాయి. తెదేపా అధికారంలో ఉండి ఉంటే 2020 నాటికి ప్రాజెక్టును పూర్తి చేసే వాళ్లం. పోలవరం పూర్తయితే ప్రతి ఎకరాకు నీళ్లు అందుతాయి. కానీ, పోలవరం ఎప్పుడు పూర్తవుతుందో ఎవరికీ తెలియని పరిస్థితి నెలకొంది. దేశంలోనే అత్యధికంగా ఏపీలో 24శాతం నిరుద్యోగం ఉంది" అని చంద్రబాబు వ్యాఖ్యానించారు

# ప్రపంచ ఔషధశాలగా భారత్ ఏపీ ఫార్మసీ కౌన్సిల్ రిజిస్ట్రార్ డాక్టర్ ఎమ్ విలియమ్ క్యారే



గుంటూరు జిల్లా నేటి దినపత్రిక సూర్య బ్యూరో : విజ్ఞాన్ ఫార్మసీలో ఘనంగా ప్రారంభమైన అంతర్జాతీయ సదస్సు దేశంలో ఫార్మారంగం శరవేగంగా అభివృద్ధి చెందటంతో పాటు ప్రపంచ దేశాలకు భారతదేశం ఔషధశాలగా పేరొందు తోందని ఏపీ ఫార్మసీ కౌన్సిల్ రిజిస్ట్రార్ డాక్టర్ ఎమ్ విలియమ్ క్యారే అన్నారు. చేబ్రోలు మండలం వడ్లమూడిలోని విజ్ఞాన్ ఫార్మసీ కళాశాలలోని డిపార్ట్‌మెంట్ ఆఫ్ ఫార్మసీ ప్రాక్టీస్ ఆధ్వర్యంలో " అడ్వాన్స్డ్ ప్రాక్టీసెస్ అండ్ ఇన్నోవేషన్స్ ఇన్ గ్లోబల్ హెల్త్‌కేర్' అనే అంశంపై మూడు రోజులపాటు జరిగే అంతర్జాతీయ సదస్సును శుక్రవారం వైభవంగా ప్రారంభించారు. ఈ అంతర్జాతీయ సదస్సును "కొలాబరేటివ్ బ్లైండింగ్ ఆఫ్ ఐడియాస్ అండ్ ఇన్‌సైట్స్ టు ఎంపవర్ ఫార్మాసిస్ట్స్ టువర్డ్స్ ఏ హెల్తియర్ వరల్డ్" అనే ఇతివృత్తంతో నిర్వహిస్తున్నారు. ముందుగా జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారం భించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతి థిగా హాజరైన ఏపీ ఫార్మసీ కౌన్సిల్ రిజిస్ట్రార్ డాక్టర్ ఎమ్ విలియమ్ క్యారే మాట్లాడుతూ నూతన ఆవిష్కరణలతో కొత్త ఔషధాల అభివృద్ధి, ఉత్పత్తికి నెలవైన ఫార్మా రంగంలో అవకాశాలకు కొదవలేద న్నారు. రోగులకు మందులు అందించడం దగ్గర్నుంచి ఔషధాల పరిశోధన వరకూ విద్యార్థులు అనేక ఉద్యోగ అవకాశాలు అందుకోవచ్చన్నారు. కోవిడ్ అనంతరం ఫార్మారం గం ప్రాధాన్యత మరింత పెరిగిందన్నారు. భవిష్యత్ లో ఫార్మారంగం విస్తరణ, కొత్త ప్రాజెక్టుల కారణం గా ఉపాధి మార్గాలు మరింత విస్తతమవుతాయన్నారు. ఆర్టిఫిసియల్ ఇంటెలిజెన్స్, మెషిన్ లెర్నింగ్ వంటి సరికొత్త టెక్నాలజీలను ఫార్మసీ రంగంలో వినియోగించి సరికొత్త ఆవిష్కరణలను రూపొందించవచ్చునన్నారు. ఫార్మా కోర్సులు చదివిన వారు ఆస్పత్రుల్లో ఫార్మాసిస్టులు, అనలిటికల్, పరిశోధన, అభివృద్ధి, మెడికల్ రేటింగ్స్, డేటా అనాలిసిస్ విభాగాలతో పాటు పలు ప్రభుత్వ ఉద్యోగాలు సైతం సొంతం చేసుకోవచ్చన్నారు.ఔషధ వినియోగాన్ని మెరుగుపరిచి మందుల లోపాలను తగ్గించటం ద్వారా రోగుల భద్రతను కాపాడటంలో ఫార్మాసిస్టుల కృషి ఎనలేనిదని పేర్కొన్నారు. రోగి ఒక ఔషధాన్ని తీసుకున్నప్పుడు అతనికి ఏ విధంగా కూడా హాని కలిగించకుండా చూసుకోవాల్సిన బాధ్యత ఫార్మాసిస్టులపై ఉందన్నారు. కార్యక్రమానికి మరో ముఖ్య అతిథిగా హాజరైన యూఎస్ఏలోని థింక్ రోమన్ వెంచర్స్, అవెండా ఇన్నోవేషన్స్ చైర్మన్, ఎండీ, డీఎమ్ఐ, ప్రెసిడెంట్ డాక్టర్ అశ్విని ధార్ మాట్లాడుతూ మారుతున్న ఆహారపు అలవాట్లకు అనుగుణంగా మానవ శరీరంలో చోటుచేసుకుంటున్న అనేక రుగ్మతల నివారణకు సమర్ధవంతమైన ఔషధం అందించాల్సిన బాధ్యత ఫార్మాసిస్టలదేనని పేర్కొన్నారు. ప్రతి ఒక్క ఫార్మాసిస్ట్ ఆ దిశగా అడుగులు వేయాలని పిలుపునిచ్చారు. అనంతరం కార్యక్రమానికి హాజరైన అతిథులను ఘనంగా సన్మానించారు. ఈ అంతర్జాతీయ సదస్సుకు వివిధ దేశాలు, రాష్ట్రాల నుంచి 1000 మందికి పైగా హాజరయ్యారు. కార్యక్రమంలో యూఎస్ఏలోని యూనివర్సిటీ ఆఫ్ ఫిండ్లే ప్రొఫెసర్ ఎమ్.చంద్రశేఖర్, యూనివర్సిటీ ఆఫ్ ఫిండ్లే ఫార్మసీ డీన్ ఆఫ్ ఎక్స్‌టర్నల్ అఫైర్స్ డాక్టర్ టాన్య ఏ.డాటర్‌మన్, విజ్ఞాన్స్ విద్యా సంస్థల చైర్మన్ డాక్టర్ లావు రత్తయ్య, విజ్ఞాన్ ఫార్మసీ కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ శ్రీనివాసబాబు, ఆయా విభాగాల డీన్లు, అధిపతులు, సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.

# యువగళం ముగింపు సభను విజయవంతం చేద్దాం - నసీర్ మొహమ్మద్



గుంటూరు, మేజర్ న్యూస్: గుంటూరు జిల్లా టిడిపి పార్టీ కార్యాలయంలో గుంటూరు తూర్పు నియోజకవర్గం ఇంచార్జ్ మోహమ్మద్ నసీర్ గారి ఆధ్వర్యంలో నియోజకవర్గం విస్తృత స్థాయి సమావేశం నిర్వహించడం జరిగింది ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్యనిర్వహ కార్యదర్శి దాసరి రాజా మాస్టర్, నగర అధ్యక్షుడు డేగల ప్రభాకర్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా నసీర్ గారు మాట్లాడుతూ రాష్ట్ర యువత భవిష్యత్తును రాష్ట్ర భవిష్యత్తును కాపాడుకోవడానికి టిడిపి జాతీయ ప్రధాన కార్యదర్శి యువ నాయకుడు నారా లోకేష్ గారు చేపట్టిన యువగళం పాదయాత్ర ప్రజాగళంగా మారి జన బలంతో ముందుకు సాగిందని రాయలసీమ నుండి కోస్తా ఆంధ్ర వరకు అన్ని వర్గాల ప్రజలు యువ నేతకు అండగా ఉన్నారని జగన్ రెడ్డి అధికారాన్ని అడ్డుపెట్టుకొని పోలీసులను ఉపయోగించి ఎన్నో రకాలుగా పాదయాత్రను అడ్డుకోవాలని ప్రయత్నించిన ప్రజలు కార్యకర్తలు ముందుండి పాదయాత్ర నడిపించారని ఎక్కడ వెనకడుగు వేయలేదని అన్ని వర్గాల ప్రజా సమస్యలను తెలుసుకుంటూ తెలుగుదేశం పార్టీ అధికారంలోకి వచ్చిన వెంటనే వాటి పరిష్కారానికి కృషి చేసే విధంగా యువ నాయకుడు ప్రణాళికల రూపొందించారని. ఈనెల 20వ తేదీన పాదయాత్ర ముగియనుండటంతో విజయనగరం జిల్లా భోగాపురం గ్రామంలో జరగబోయే ముగింపు సభకు గుంటూరు తూర్పు నియోజకవర్గం నుండి పెద్ద ఎత్తున కార్యకర్తలందరూ తరలి వెళ్లి సభను విజయవంతం చేయబోతున్నా మని తెలుగుదేశం పార్టీ అధికారంలో రావడానికి యువ నాయకుడు నారా లోకేష్ గారి అడుగు జాడల్లో నడవబోతున్నామని తెలియజే శారు. ఈ కార్యక్రమంలో టిడిపి కార్పొ రేటర్లు యల్లావుల అశోక్, ముప్పవ రపు భారతి, గుడిమెట్ల దయా రత్నం, యర్రగొపు నాగేశ్వరరావు, వేముల కొండ శ్రీనివాసరావు, మల్లంపూడి శ్రీనివాసరావు, బషీ, కొత్తూరు వెంకట్, పద్మావతి, వాణి, రహమునిస, రాదా, మహంకాళి నరసిం హారావు, మాల కొండయ్య, ఖుదుస్, బాజీ మాస్టర్, జమీర్, సూరే శీను, అన్వర్, బత్తిన శంకర్, తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

# ఆశ వర్కర్ల ధర్నా



గుంటూరు, మేజర్ న్యూస్ : ఆశ వర్కర్లు కథ 18 సంవత్సరాలుగా మాతా సిస్ సంరక్షణకు నియమించగా వారిని గత నాలుగు సంవత్సరాల నుంచి పదివేలు ఇస్తున్నామని నేపంతో వెట్టి చాకిరి చేపిస్తున్నారు అంతేకాకుండా ఆశా వర్కర్లు పై అధికారుల వేధింపులు అధికమయ్యాయి ఈ సమస్యల పరిష్కారానికై ఆశా వర్కర్లు గత 36 గంటల నుంచి డిమాండ్ ఆఫీస్ ఎదురుగా తమ సమస్యలు వెంటనే పరిష్కరించాలని ధర్నా చేస్తున్నారు ఆ ఆశా వర్కర్లకు ప్రధానంగా ఐదు డిమాండ్లు ఉన్నాయి ఆశ వర్కర్లు కనీస వేతనం ఇవ్వాలని, ఆశా వర్కర్ లో ఏఎన్ఎం చదువుకొని ఉన్నవారికి వెయిటేజ్ కల్పించాలని వారు డిమాండ్ చేస్తున్నారు. ఆశలకు ప్రభుత్వ సెలవులు ఇవ్వాలని వర్కర్లకు రిటైర్మెంట్ బెనిఫిట్స్ కల్పించాలనీ, చనిపోయిన ఆశ వర్కర్లకు ఎగ్రేషియా చెల్లించాలని డిమాండ్ చేశారు కోవిడ్ టైంలో ఆశ వర్కర్ల చేత వెట్టి చాకిరి చేయించుకొని అలవెన్స్ ఇస్తామన్నారు ఇంతవరకు ఇవ్వలేదు ఈ సమస్య లను పరిష్కరించాలని వారు డిమాండ్ చేశారు.

## నేడు మంజూభార్గవికి జీవితసాఫల్య పురస్కారం



తెనాలి, మేజర్ న్యూస్ : నేడు సినీనటి మంజూభార్గవికి స్వరలయ తెనాలి అధ్వర్యంలో జీవిత సాఫల్య పురస్కారం లభించబోతుంది. ఈ సందర్భంగా మారిస్ పేట స్వరలయ కార్యాలయంలో శుక్రవారం జరిగినసమివేశంలో %+ణజజదీ% విశ్రాంత %జజూా% సుబ్రమణ్యేశ్వరరావు మాట్లాడుతూ మఘ లో పుట్టి పుబ్బలో కనుమరుగయ్యే సాంస్కృతిక సమాజాలు ఎన్నో చూశామని కాని "స్వరలయ"మాత్రం గత 25 సం?లనుండి తెనాలి ప్రేక్షకుల ఆలోచనల అనుగుణంగా మనోరంజకమైన కార్యక్రమాలను రూపొందించి ప్రేక్షకుల మన్ననలు పొంది కొనసాగుతుందని దీనికి ప్రధాన సూత్రధారి లక్కరాజు శాయి అని అన్నారు. దాదాపు 500పైగా విభిన్న అంశాలతో ప్రదర్శనలను ప్రదర్శించి ప్రేక్షకులను అలరించటం తెనాలిలో స్వరలయ కే దక్కుతుందని పినపాక సురేష్ అన్నారు, నిర్వాహకులు శాయి మాట్లాడుతూ రేపు శనివారం రామకృష్ణ కవికళాక్షేత్రంలో సాయంత్రం 5గం?జరిగే మంజూభార్గవి జీవనసాఫల్య పురస్కర కార్యక్రమానికి ముఖ్య అతిథిగా తెలుగు భాషాఛైర్మన్ కందమూరి లక్ష్మీపార్వతి విచ్చేయునున్నారని శాసన సభ్యులు అన్నాబత్తుని శివకుమార్ చేతులమీదుగా విశిష్ట సేవలందించిన విభిన్న రంగాలవారికి సన్మానం చేయనున్నామన్నారు,